ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephone: 74212, 74343

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి", పో.బా. నెం. 712, విజయవాడ-10

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చిట్టి చిట్టి బిస్కట్లు చిట్టి పాపలకు మరచట్లు
కారవెల్లి సాల్టు బిస్కట్లు కరకరలాడే బిస్కట్లు
ampro ఆంప్రో వారి చిట్టీచిట్టీ
నూతన సృష్టిలోనే యున్నది
బాలలకు మంచి పుష్టి
AMPRO FOOD PRODUCTS, Hyderabad-39.

122859

సంపుటి 13 : : సంచిక 214 | విజయవాడ, ఫిబ్రవరి 12, 1973 సోమవారం | 6 పేజీలు : : 18 పైసలు (Inclusive of Excise Duty)

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి చర్చలకు ఢిల్లీ వెళ్ళే అవకాశం

ముగ్గురు ఆంధ్ర నాయకులతో సంభాషణలపట్ల కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ ఆశాభావం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—

ఢిల్లీలో కేంద్ర నాయకులతో చర్చలకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆంధ్ర సంయుక్త కార్యాచరణ సమితి నాయకులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిని కూడా ఆహ్వానించగలరని తెలుస్తున్నది. నిన్న మాజీ ఆంధ్ర మంత్రులతో చర్చలు జరిపిన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. డి. శర్మ సమస్యకు సామరస్య పూర్వకంగా పరిష్కారం లభించగలదన్న ఆశాభావాన్ని వెల్లడించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విస్తృత పరిష్కారం సాధ్యంకాగలదన్న ఆశాభావాన్ని వెల్లడించారు.

యము నేపాల్ నుంచి ఢిల్లీ తిరిగి వచ్చారు. శ్రీ బసిరెడ్డితో పాటు ముగ్గురు మాజీ ఆంధ్ర మంత్రులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ఇతర ఆంధ్రప్రదేశ్ నాయకులు కూడా ఇక్కడికి రావడంతో కేంద్ర-రాష్ట్ర నాయకుల మధ్య చర్చలకు రంగం సిద్ధమయింది.

శ్రీ బసిరెడ్డి, శ్రీ మూర్తిరాజు, శ్రీ కృష్ణమూర్తినాయుడు నిన్న కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్‌ను, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్. డి. శర్మను కలుసుకుని చర్చలు జరిపారు.

ప్రధాని అహ్వానిస్తే శ్రీ బి. వి. సుబ్బారెడ్డి కూడా ఢిల్లీ వచ్చే అవకాశం వున్నదని వీరు చెప్పినట్టు తెలుస్తున్నది.

శ్రీ సుబ్బారెడ్డికి కూడా ఆహ్వానం పంపగలరని తెలుస్తున్నది.

తెలంగాణా నాయకుడు శ్రీ రాజమల్లు నేడు ఇక్కడికి వస్తారని తెలుస్తున్నది. ఆంధ్ర మాజీ మంత్రులు శ్రీ సూర్యనారాయణరాజు, శ్రీ మునుస్వామి, శ్రీ వల్లా సుబ్బారాయుడుకూడా వస్తారని తెలుస్తున్నది.

కేంద్ర నాయకులతో చర్చలుజరిపే నాయకులు, సమైక్యవాదాన్ని నాయకుల సమగ్ర చర్చలు జరగగలవని భావిస్తున్నారు. ఈ చర్చలకు కేంద్రం నాయకత్వం వుంటుందని తెలుస్తున్నది.

ఆంధ్రలో పరిస్థితి మెరుగవుతున్నదన్న అభిప్రాయం వున్నది. అయితే వచ్చే కొద్ది రోజులలోనే ఆంధ్ర సమస్యకు పరిష్కారం లభిస్తుందని అనుకొనడం తొందరపాటు కాగలదని పరిశీలకులు అంటున్నారు.

ఉద్యమం నుంచి బయటపడడానికి ప్రత్యేక రాష్ట్ర నాయకులకు, ముఖ్యంగా వారికి కొంత వ్యవధినిస్తారని తెలుస్తున్నది.

ప్రశాంత పరిస్థితులు ఏర్పడితే ఎలా పరిష్కారం కష్టసాధ్యం కాదని భావిస్తున్నారు.

ఆంధ్ర నాయకులతో చర్చలు జరిపిన అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ శర్మ, ఆంధ్ర సమస్యకు సామరస్యపూర్వకంగా రాష్ట్రంలోని పరిస్థితిని గురించి వివరించామని. రాష్ట్ర విభజన తప్పదని స్పష్టంచేశామని చెప్పారు.

తాము తిరిగి హైదరాబాద్ వెళ్ళేలోగా రాష్ట్రపతి శ్రీ గిరిని, శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ను కూడా కలుసుకొనగలమని, శ్రీమతి గాంధితో కూడా చర్చలు జరుపుకొనామని ఆయన అన్నారు. ఢిల్లీలో ఎక్కువ రోజులు వుండడం లేదని ఆయన చెప్పారు

తమిళనాడు లెజిస్లేటివ్ కౌన్సిల్ లో ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. రాజారామ్ ఫిబ్రవరి పదవ తేదీన మాట్లాడుతూ. దక్షిణ మండల సంఘం సమావేశంలో వెస్టర్న్ హాల్ డెవలెప్‌మెంటు కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసే ప్రతిపాదన గురించి ప్రస్తావించాలని కోరినట్టు మద్రాసు వార్త.

గుంటూరులో శనివారం కాకాని బ్రిగేడ్ ఆధ్వర్యాన సామూహిక నిరాహారదీక్ష జరుపుతున్న దృశ్యం

రాష్ట్ర విభజన అనివార్యమని శ్రీ బసిరెడ్డి ప్రభృతుల వివరణ

జంట నగరాలలో నిరాహారదీక్షలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11— ప్రత్యేక తెలంగాణా సాధనకు రిలే నిరాహారదీక్షలు జరపాలన్న తెలంగాణా కాంగ్రెసు సోషలిస్టు ఫోరం విజ్ఞప్తిని పురస్కరించుకొని జంటనగరాలలో పెక్కు చోట్ల రిలేనిరాహార దీక్షలు జరుగుతున్నాయి.

నేడు జంటనగరాలలో ఎక్కువగా ఈ రిలే నిరాహారదీక్ష శిబిరాలను ఏర్పాటు చేశారు.

వెంటనే ఆంధ్రప్రదేశ్ విభజన-జనసంఘం మహాసభ తీర్మానం

కాన్పూర్, ఫిబ్రవరి 11— ఇక్కడ జరుగుతున్న భారతీయ జనసంఘ 18వ స్థానిక సమావేశాలలో దేశ అంతరంగిక పరిస్థితులపై ఇతర తీర్మానాలతోపాటు నిన్న ఆంధ్రప్రదేశ్ విభజన చేయాలని, రాష్ట్రాల పునర్విభజన కమిషన్‌ను పునర్వ్యవస్థీకరించాలని కోరుతూ కూడా ఆమోదించారు.

రాష్ట్రాల పునర్విభజన కమిషన్ పునర్వ్యవస్థీకరించాలన్న సమస్యపై మూడు గంటలపాటు జరిగిన చర్చలలో శ్రీ నిత్యానందస్వామి, మరొక జనసంఘీయుడు పాల్గొంటూ, "ఇది పాములు బుట్టను కదిలిండడమే అవుతుందని" నాయకత్వాన్ని హెచ్చరించారు. ఈ కోర్కె భారత దేశ రాజకీయ పటాన్నితిరిగి చిత్రించ మనడంతో అంతంకాదని వారన్నారు.

మరిన్ని చిన్నరాష్ట్రాలు ఏర్పడేందుకు దక్షపాతం, పతిడుకు రావడం తప్పి మరేమీ జరగదని వారు పేర్కొన్నారు. పరిణామం దేశంలో వేర్పాటువాదాలకు ప్రబలకాయని వారన్నారు. దీనివల్ల జాతీయ సమైక్యత దెబ్బతింటుం దన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో చిన్నకొండ రాష్ట్రాన్ని ఏర్పరచేదమంటే కమ్యూనిస్టులు చైనాతో దగ్గర సంబంధాలు ఏర్పరచుకోడానికి అవకాశం హెచ్చినట్టే అవుతుందని వీరు హెచ్చరించారు.

శ్రీ స్వామి ప్రవచిస్తున్నంతసేపు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

అయితే, రాష్ట్రాల పునర్విభజన కమిషన్ కోర్కెను తీర్మానంనుంచి తొలగించాలన్న ఆయన సవరణ వాయిస్ ఓటుతో తిరస్కరించబడింది.

శ్రీ చండ్‌గోయల్ సవరణతో 1971 72 ఎన్నికలలో జరిగిన అవకతవకలను దర్యాప్తుచేయడానికి సుప్రీంకోర్టు జడ్జితో దర్యాప్తు కమిషన్ నియమించాలని కోరుతూ సమావేశం తీర్మానించింది. భవిష్యత్తులో స్వేచ్ఛగా ఎన్నికలు జరగడానికి మార్గాలు సూచించాలని కూడా కమిషన్‌ను తీర్మానంలో కోరారు.

మైనారిటీ భాషలవారు తమ మాతృ భాషలో యూనివర్శిటీ స్థాయివరకు చదువుకునేందుకు హక్కు కల్పించాలన్న శ్రీ సత్యరాజన్ తుక్కవర్తి తీర్మానాన్ని కూడా సమావేశం కొన్ని సవరణలతో ఆమోదించింది.

ఆకాశవాణి స్వయంప్రతిపత్తి గల సంస్థగా చేయాలని కోరుతూ వచ్చిన తీర్మానాన్ని కూడా సమావేశం ఆమోదించింది.

బిట్రగుంటలో రైల్వే ఉద్యోగుల అపహరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 11— బిట్రగుంటలో ఆందోళనకారులు నలుగురు రైల్వే ఉద్యోగులను అపహరించినట్టు, అయితే వారిని అందు మైళ్ళ దూరంలో వదలివేసి పెట్టు దక్షిణ మధ్య రైల్వే నేడు విడుదల చేసిన పత్రికా ప్రకటనవల్ల తెలుస్తున్నది.

లోకో సిబ్బందిపై ఆందోళనకారులు దాడిచేయకొన్న పరిణామం రైల్వే పోలీసులు లాఠీఛార్జి చేశారు.

నేటి తెల్లవారు ఝామున ఆందోళనకారులు ఫిరంగిపురం-పేరిచెర్ల మధ్య ఒక వంతెనపై స్లీపర్లను దగ్ధంచేశారు.

గుంటూరు-నంబూరు మధ్య విక్‌ప్లేట్స్ తొలగింపబడినాయి.

విజయవాడ స్టేషన్‌కు పెరిటోరియల్ ఆర్మీ రాక

రైల్వే ఆసుపత్రి వద్ద ఉద్రిక్త పరిస్థితి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఫిబ్రవరి 11—

విశాఖపట్నం వైపునుంచి నేటి ఉదయం విజయవాడ స్టేషన్‌కు పెరిటోరియల్ ఆర్మీ స్పెషల్ రైలు వచ్చింది.

రేపటికి మరి నాలుగైదు స్పెషల్ రైళ్ళు ఇక్కడకు రావచ్చని భావిస్తున్నారు.

నేడు వచ్చిన స్పెషల్ రైలులో ఎలక్ట్రికల్, మెకానికల్, రైల్వే ఇతర శాఖలకు చెందిన సుమారు ఎనిమిదివందలమంది దాకా కనిపించారు.

ప్రస్తుతం నేడు వచ్చిన పెరిటోరియల్ ఆర్మీచేత గూడ్సురైళ్ళను నడిపించే ప్రయత్నంలో వున్నట్టు కనుపిస్తున్నది.

నేడు మాత్రం గూడ్సురైళ్ళు ఇక్కడనుంచి బయలుదేరే సూచన లేమీ కనుపించలేదు.

మామూలు రోజుల్లో స్టేషన్, ఇంజన్ల నుంచి వచ్చే పొగతో నిండి వుండేది కాని, నేడు పొగలేదు. ఇంజన్ల శబ్దం అసలు వినిపించలేదు.

స్టేషన్‌లో సైన్యంతప్ప మరి ఇతర ఏ శాఖకు చెందిన సిబ్బంది కనుపించలేదు. స్టేషన్ అంతా నిర్మానుష్యంగా వుంది.

రైల్వే లోకోషెడ్‌కు పనివారు ఎవ్వరూ రాలేదు.

రైల్వే స్టేషన్‌కు చెందిన ఫూట్, స్వీట్ మీట్ స్టాలు యావత్తూ భస్మీపటలమైంది. స్టాలుకు పైభాగం అంతా పూర్తిగా కాలిపోయింది.

స్టేషన్‌ను యావత్తూ పోలీసు సిబ్బంది గస్తీ కాస్తున్నారు. ఈ దుస్సంఘటన ఎలా జరిగిందనే అనుమానం ప్రతివారిని బాధిస్తోందట.

రైల్వే ఆసుపత్రివద్ద ఉద్రిక్తత

రైల్వే ఆసుపత్రివద్ద ఎనిమిదేడుకు చెందిన ముగ్గురు స్త్రీలు, పదుపురు యువకులు పికెటింగ్ చేశారు.

ఆ సమయంలో ఒక మస్టీలో వున్న కానిస్టేబిల్ కొన్ని రికార్డులతో పై కిటుమీద అక్కడకు రాగా పికెటింగ్ చేస్తున్న స్త్రీలు అతన్ని వెళ్ళనీయకపోవడంతో ఆ కానిస్టేబిల్ స్త్రీలుల్లో కొంత నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించినట్టు తెలిసింది.

అక్కడవున్న ఆందోళనకారు లందరూ, మస్టీ కానిస్టేబిల్ క్షమాపణ చెప్పాలని ఆందోళనచేయడంలో ఉద్రిక్తత హెచ్చింది.

రెండవ పట్టణ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఏ. వీరభద్రరావు జోక్యంతో వ్యవహరించడంవల్ల ఉద్రిక్తత తగ్గింది.

అనంతరం మస్టీ కానిస్టేబిల్‌ను ఏ.ఆర్. పి. వ్యాన్‌తో అక్కడనుంచి కంట్రోలు రూముకు పంపివేశారు.

తదుపరి రైల్వేస్టేషన్ వద్ద డి.ఎస్.పి. పూర్ణచంద్రరావు అక్కడకు వచ్చి, అసుపత్రిలో రోగులు వున్నారని, అందువల్ల అక్కడ ప్రశాంతత కాపాడవలసి వున్నదని చెప్పిన అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు అక్కడనుంచి వెళ్ళిపోయారు.

ఇండియాచే తిరిగి రబ్బర్ కైవసం

ఎం.సి.సి తో బొంబాయిలో జరిగిన క్రికెట్ టెస్టుడ్రా

బొంబాయి, ఫిబ్రవరి 11— ఇండియా-ఇంగ్లండ్‌ల మధ్య జరుగుతున్న అయిదవ, కడపటి టెస్టు డ్రాగా ముగియడంవల్ల 2-1 అధిక్యతతో ఇండియా ఈ సిరీస్‌ను గెల్చుకొని "రబ్బర్"ను నిలబెట్టుకుంది.

నేడు ఆఖరురోజున ఆట ముగిసే సమయానికి ఇంగ్లండు రెండు వికెట్లు నష్టపడి 67 పరుగులు చేసింది.

నాట్‌ను డౌల్ చేశాడు. ఈ విధంగా ఈ సిరీస్‌లో ఆయన 15వ వికెట్లను తీసుకొని లోగడ రికార్డులను అధిగమించాడు.

1951-52 సిరీస్‌లో ఇంగ్లండ్‌పై వినూ మన్‌కడ్, 1955-56 సిరీస్‌లో న్యూజిలాండ్‌పై సుభాష్ గుప్తే 34 వికెట్లు తీసుకొని రికార్డు స్థాపించారు.

244 పరుగులకు ఇండియా డిక్లేర్

నేడు టీ విరామ సమయానికి ఇండియా అయిదు వికెట్లకు 244 పరుగులుచేసి రెండవ ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది.

అప్పటికి ఇంగ్లండ్ గెలుపు సాధించడానికి 90 నిమిషాలలో 218 పరుగులు చేయవలసివుంది.

చంద్రశేఖర్ రికార్డు

మైసూరుకు చెందిన ఎడమచేతి బాటం బౌలర్ శ్రీ బి. ఎస్. చంద్రశేఖర్ నేడు ఇంగ్లండ్ రెండవ ఇన్నింగ్స్‌లో ఆలస్

కడప జిల్లాలో విద్యాసంస్థల మూసివేత

జిల్లా కలెక్టర్ ఉత్తర్వు

కడప, ఫిబ్రవరి 11— కడప జిల్లాలో పెరుగుతున్న ఆందోళనమాన్ని దృష్టిలో వుంచుకొని ఫిబ్రవరి ఏడవ తేదీనుంచి జిల్లాలోని అన్ని విద్యాసంస్థలను మూసివేస్తూ జిల్లాకలెక్టర్ శ్రీ బి. చంద్రమౌళి ఉత్తర్వు చేశారు.

విజయవాడలో ఆటోర్యాలీ

ప్రత్యేక రాష్ట్రాన్నికోరుతూ విద్యార్థులు, ఆర్.టి.సి. సిబ్బంది, ఆటోరిక్షావర్కర్ల ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఫిబ్రవరి 11—

పట్టణంలో పలుచోట్లనుంచి ప్రత్యేకాంధ్రోద్యమానికి మద్దతుగా ఊరేగింపులు జరిపారు. అనేకకూడలి ప్రదేశాలలో జై ఆంధ్ర పతాకాలను ఆవిష్కరించి, బాలబాలికలకు మిఠాయిలు పంచిపెట్టారు.

నేటి ఉదయం ఆర్. టి. సి. బస్ స్టాండ్ వద్ద ఆర్. టి. సి. చౌక్‌ను ఏర్పాటుచేసి, ఆర్. టి. సి. సిబ్బంది, ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యాన కార్యాచరణ సంఘ కన్వీనర్ శ్రీ పేర్ని కృష్ణమూర్తి జై ఆంధ్ర పతాకాన్ని ఆవిష్కరించారు.

కృష్ణా బారాజ్ వద్ద వున్న రిక్షా స్టాండు వద్ద ఆటో రిక్షా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన పట్టణ కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ బయన వీరరాఘవరావు జై ఆంధ్ర పతాకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం శ్రీయుతులు బయన వీరరాఘవరావు, వాండ్రాని పోతన్న, బూరాడ గురుమూర్తి, రాయల ప్రభాకరరావు నాయకత్వాన కృష్ణాబారాజ్‌గుండా పురవీధుల గుండా టూవ్ రిక్షాల ఊరేగింపు జరిగింది.

స్థానిక ఆర్లోట్ల ఆధ్వర్యాన నేటి ఉద

(మిగతా 3 వ పేజీలో)

'ఇప్పటికైనా రాష్ట్రవిభజనకు మద్దతు ప్రకటించండి'

హైదరాబాద్‌లోవున్న ఎం. ఎల్. ఎ. లను కలుసుకొని ఆంధ్రసేన కార్యకర్తల విజ్ఞప్తి

శాసనసభ్యుల హాస్టల్‌వద్ద పోలీసు బందోబస్తు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11— ఆంధ్ర సేన, ఆంధ్ర విద్యార్థి ప్రతినిధులు సమాదు 15 మంది నేడిక్కడకువచ్చి పక్షపాతధోరణి వదలి ఆంధ్ర ప్రాంతం కాపాడవలసిందిగా అభ్యర్థించారు.

ఇప్పటికైనా ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని బలపరచాలని, ఆంధ్రప్రాంతం వచ్చినప్పటికి వారికి ఎట్టి అవమానాలు జరగవని ఆంధ్రసేన సభ్యులు హామీనిచ్చారు.

అయితే ఎవరి రాకలో సమైక్యవాదులు కలబడపడినట్టు కనపడుతున్నవి.

ఎవరో కొంతమంది ఈ రాష్ట్ర పనా చదువు తప్పుగావుంది.

వేళమై తమ నిర్ణయాన్ని రేపు తెలియజేయగలమని చెప్పినట్టు తెలుస్తున్నది.

మరికొంతమంది తమకు విదేశ్య రాష్ట్రంలోనే విశ్వాసం కలదని చెప్పినట్టు తెలుస్తున్నది.

ఎం. ఎల్. ఎ. హాస్టల్‌వద్ద పోలీసు బందోబస్తు

ఎం. ఎల్. ఎల న్యూ హాస్టల్‌వద్ద నేడు గట్టి పోలీసు బందోబస్తు చేశారు. గేటువద్ద సాయుధపోలీసులు గస్తీ తిరుగుతున్నారు. హాస్టల్ వరండాలో సాధారణ పోలీసులు వున్నారు.

హాస్టల్‌లోకి అందరికి ప్రవేశం లభించింది.

గోల్డెన్ టొబాకో కంపెనీ లిమిటెడ్
గుంటూరు.

ఆంధ్రప్రదేశ్‌లో మెస్సర్సు గోల్డెన్ టొబాకో కంపెనీ లిమిటెడ్ పుగాకు కొనుగోలుకు 15-2-1973 న కొనుగోలు కేంద్రములను ప్రారంభించుటకు ఉద్దేశించిందని యిందు మూలముగా తెలియజేయుచుమైనది. 2-2-1973 నుంచి సమర్పణీయముకాని సమ్మెచేస్తున్న పెర్మనెంటు సిబ్బంది తమ తమ బ్రాంచిలపద్ద తక్షణమే డ్యూటీలో చేరుటకు రావలసినదిగా సలహా యిప్పబడుతున్నారు. అలాగాని పక్షంలో 1973 సీజనులో పుగాకు కొనుగోలుకు కేంద్రములను ప్రారంభించే అవకాశము ఉండదు. తత్ఫలితంగా యీ సీజనులో గ్రేడింగు వగైరా కార్యక్రమములు ఏమియు ఉండవు.

గుంటూరు. 11-2-'73. } బోర్డు టొబాకో కంపెనీ లిమిటెడ్ తరఫున, టి. యస్. యమ్. గాంధి చౌదరి, చైర్మన్.

శ్రీ ఇ. బలరామరెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 11— బందు నగరాల ఆంధ్ర కార్యాచరణసంఘం అధ్యక్షుడు శ్రీ ఇ. బలరామరెడ్డి మోదప్రభుత్వ చేపట్టా కార్యాచరణసంఘం చేపడతా ఇతరులు చేసే ప్రకటనలకు అధికప్రాధాన్యం ఇవ్వరాదని తెలియజేశారు.

ప్రయోజనం రెండింతలు

శ్రేష్ఠమైన వర్జీనియా పొగాకు, మంచి నైపుణ్యంతో మిశ్రమం. ఉల్లాసకరమై లక్షలాది ప్రజలకు ఆనందమిచ్చే పనామా.

సంపూర్ణంగా భారతీయం—మన పనామా అమూల్యమైన విదేశ మారకం పొదుపుకు సహాయపడుతున్నది. అయితే అత్యధికంగా ఈ దేశంలో విదేశ కంపెనీలు తయారు చేసే సిగరెట్లన్నిటితో విదేశమారకం నష్టమై పోతున్నది.

పనామా
గోల్డెన్ టొబాకోవారి ఉత్పత్తి

GT (P) 708-TEL.

'ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటిస్తేనే అన్ని సమస్యల పరిష్కారం'

మాజీ ఎం.ఎల్.ఏ. శ్రీ పేట బాపయ్య ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 11—మాజీకాంగ్రెసు కార్యనిర్వాహకుడు, పి. సి. సి. బ్యాంకి ఉపాధ్యక్షులు శ్రీ పేట బాపయ్య ఇలా ప్రకటిస్తున్నారు:

"ముల్కీ నిబంధనల చట్టం సరియైనదే అనే తీర్పు సుప్రీంకోర్టులో వెలువడిన దగ్గర నుంచి ఆంధ్ర ప్రాంతంలో కలిగిన సంక్షోభం, పెల్లుబికిన ప్రజాపెల్లుబ, దినదినాభివృద్ధి చెందుతున్నదే కాని, ప్రభుత్వ దిమ్మనీతివల్ల సమసి పోలేదు. దీనిని బట్టి ముల్కీ నిబంధనల చిల్లు పట్ల ప్రజల వ్యతిరేకత ఎంత సహజమైనదో ఊహింపవుతూనే వున్నది. దీనికితోడు గత 16 సంవత్సరాలుగా కొనసాగుతున్న తెలంగాణా ప్రాంతీయ సంపం, ప్రత్యేక బడ్జెట్, రాజధాని నగరం ఒక ప్రాంతంవారికే సరిమితంకావడం ప్రత్యేకంగా దారితీసిందే కాని, సమైక్యత అభివృద్ధి చెందడానికి తోడ్పడలేదు. ఆ వివాదాలు నిరవధికంగా కొనసాగాలనే కోరిక తెలంగాణా ప్రజలలో ప్రబలంగా వుంది. వారు తమ మనుగడ వాటిపైనే ఆధారపడినట్టు భావిస్తూ వుండగా, వాటి కొనసాగింపు ఆంధ్రప్రాంత ప్రజల మనుగడకు ప్రమాదమని భావించడం సహజం.

"ఇట్టి పరిస్థితులలో ఉభయులకు సంతృప్తినీ యివ్వలేగేది రాష్ట్ర "విభజనతత్వ" పేరొకటి లేదు ఈ కారణాలవల్లనే కాంగ్రెసువాడ ఈ కృషిలో నిమగ్నమయ్యాడు.

ఈ ఉద్యమం కాంగ్రెసువారి ప్రాబల్యంలో లేదని, వారిప్రాత అప్రధానంగా ఉన్నదనే అపోహలు ఉన్నట్టు వార్తలు పొక్కుతున్నవి ఇవి యదార్థం కానేరదు. ఇట్టి వార్తలు కేంద్ర నాయకులకు ఎలా కనిపించినా ఎవరో చేరవేస్తూ ఉండడం వల్లనే నాయకత్వం సరిగా అంచనా వేసుకోలేక పోతున్నదనే అనుమానం కలుగుతున్నది.

"ఇప్పటికికూడా ఈ ఉద్యమంలో కాంగ్రెసు వారి ప్రాత అప్రధానంకాదు. కావున ఇప్పటికైనా అపోహలు మాని జాప్యం లేకుండా విజ్ఞతతో రాష్ట్రాన్ని విభజించుటకు తత్వర చర్యలు గైకొని, ఉభయ ప్రాంతాల ప్రజల కోర్కెలను మన్నించగోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం జాప్యం లేకుండా వెంటనే ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటిస్తే అన్ని పరిస్థితులు సవ్యంగానే చక్కబడగలవు. ఇప్పటికే అపారంగా జరిగిన ప్రాణ నష్టాలు, ప్రజా జీవిత సంక్షోభ నివారించుటకు ఇదొక్కటేమార్గం."

గుంటూరులో ఆంధ్ర పటాలం ఏర్పాటు

14 అంశాల కార్యక్రమం అమలు పరచాలని అధ్యక్షుని విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 11—ప్రత్యేకాంధ్ర లక్ష్య సాధనకై ఇక్కడ "ఆంధ్రపటాలం" పేరుతో నూతన సంస్థ ఏర్పాటయింది. ప్రత్యేకాంధ్ర సంయుక్త కార్యాచరణ సమితి విడుదలచేసిన 14 అంశాల కార్యక్రమాన్ని అమలుపరచవలసిందిగా సంస్థ విజ్ఞప్తి చేసింది.

జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు, ఇతర గెజిటెడ్ అధికారుల ఇళ్ల వద్ద, పోస్టాఫీసులు, ఎస్టాండులు, రైల్వే స్టేషన్లు, టెలిఫోన్ ఎక్స్ఛేంజి కార్యాలయాల వద్ద పికెటింగ్ చేయాలని "ఆంధ్ర పటాలం" పిలుపు ఇచ్చింది.

అదాయపు పన్ను, ఇంటిపన్ను, రేడియో లైసెన్సులు, ఇతర పన్నులను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకుగాని, మునిసిపాలిటీలకుగాని కట్టవద్దని కూడా కోరింది.

ప్రదాని మొండి వైఖరి కారణంగా ఆంధ్రుల పిల్లలకు స్కూళ్ళు, కాలేజీలు లేకుండాపోయాయని, చదువు లేకుండా పోయిందని సంస్థ విమర్శించింది.

వేడు మనకు రవాణా, ఆహారం, రైళ్ళు నీరు, విద్యుచ్ఛక్తిలేవని, ప్రాణాలకు రక్షణ లేదని సంస్థ పేర్కొన్నది. అన్నిట్లో శ్రీమతి ఇందిరా గాంధి సి. ఆర్. పి. పైన్యాన్ని వుంచి కాల్చుట జరిపిస్తున్నదని సంస్థ వక్కాణించింది

ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఆంధ్రుల జన్మ హక్కని "ఆంధ్ర పటాలం" ఉద్ఘాటించింది.

14 అంశాల కార్యక్రమం అమలుపరచవలసిందిగా 'ఆంధ్ర పటాలం' అధ్యక్షులు శ్రీ పి. శేషరావు విజ్ఞప్తి చేశారు.

'దీక్షతో ఉద్యమాన్ని కొనసాగించండి'

ఆంధ్ర విద్యార్థులకు శ్రీ రామానుజులరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 11—ఆంధ్ర. వెంకటేశ్వర విశ్వ విద్యాలయాల విద్యార్థి కార్యాచరణ సంఘం చైర్మన్ శ్రీ టి. రామానుజులరెడ్డి ఈ కింది ప్రకటన చేశారు:

"గత సంవత్సరం అక్టోబరు 25న విద్యార్థులు ప్రారంభించిన ఉద్యమం ఈనాడు ప్రజా ఉద్యమంగా మారిందంటే, దానికి కారణం ఐక్యత, అవగాహన, కార్యదీక్ష అని రుజువైంది. కనుచూపు మేరలో కనిపించే విజయంకోసమే చేయకోడాకి ఎన్నో రోజులు పట్టవు.

అత్యంత ఉత్సాహంతో, అకుంఠిత దీక్షతో తీవ్రతరం అమలుకు పాటుపడవలసిందని ఆయన విద్యార్థులకు విజ్ఞప్తిచేశారు.

ఈ ఉద్యమం కేవలం విద్యార్థులకోసం గౌరవ ప్రతిష్ఠలకు సంబంధించిందిమాత్రమే కాదని, ఆంధ్రుల గౌరవ ప్రతిష్ఠలకు సంబంధించిందని అన్నారు.

ప్రాథమిక హక్కులకోసం పాగిస్తున్న ఉద్యమం తుదిఘట్టంలోకి వచ్చిందని అన్నారు.

శ్రీ రమణయ్య, డాక్టర్ కె. ఎల్. రావుకు సవరణలనుంచి విరమిస్తారన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చి, వారు విరమించేవరకు ప్రజలు విశ్రమించరని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రత్యేక రాష్ట్ర సాధన కృషిలో ఆంధ్ర ప్రాంత విద్యార్థులు సహోదర సహకారాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర — తెలంగాణా మైత్రీ సంఘం విజ్ఞప్తి

భాగ్యనగర్‌లో మిగిలివున్న ఆంధ్ర లెక్చరర్లను పెరాన్ చేయడం ద్వారా, విరమణ దీక్షల ద్వారా ఉద్యమంలోకి తీసుకొచ్చుటకు, ఆంధ్ర, తెలంగాణా పోరాటం గురించి ప్రచారం చేయటానికి ఒక కార్యక్రమాన్ని సంపడానికి ఆంధ్ర—తెలంగాణా మైత్రీ సంఘంవారు నేడిక్కడ సమావేశమై తీర్మానించారు.

అందుకు సహకరించవలసిందని విజ్ఞప్తి చేశారు.

సమావేశానికి శ్రీ దూసరి పానకాలరావు అధ్యక్షత వహించారు.

ప్రత్యేక రాష్ట్ర సాధనకై మసీదులలో ప్రార్థనలు

బందరు, ఫిబ్రవరి 11—ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకై ఇక్కడి మసీదులను, పెడన, గూడూరు, ఉల్లపల్లి, అలవలపూడి గ్రామాలలోని మసీదులలోను ప్రార్థనలు జరిగినట్టు యునైటెడ్ ముస్లింల కార్యాచరణ సంఘ కార్యదర్శి శ్రీ ఎం.ఐ. బాబు తెలియజేశారు.

విదేశాలలోని ఆంధ్రులు

ప్రత్యేకాంధ్ర కోర్కెకు మద్దతు నివ్వాలని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఫిబ్రవరి 11—ప్రపంచంలోని వివిధ దేశాలలోవుంటున్న ఆంధ్రులంతా ప్రత్యేక రాష్ట్రం కోరుతూ ఈనెల 11 వ తేదీన సామూహికంగా విరమణ దినం పాటించాలని కార్యవర్గ సభ్యులు శ్రీ టి. దుర్గాప్రసాద్ నేడొక ప్రకటనలో కోరారు.

ఈ మేరకు వారు 'ప్రదర్శనలు, సభలు జరిపి, ప్రత్యేక రాష్ట్రం కావాలని, ఆంధ్ర ప్రదేశ్‌లోవున్న సి. ఆర్. పి., మిలిటరీని ఉపసంహరించాలని కోరుతూ తీర్మానాలు చేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఉద్యోగులపై వున్న తొలగింపు ఉత్తర్వులను ఉపసంహరించాలని కోరుతూ కూడా వారు తీర్మానం చేయాలన్నారు.

విదేశాలలోవున్న ఆంధ్రులు తమ భాష, జాతికోసం ఇప్పటివరకు ఎంతో సేవ చేశారని, ఆంధ్రత్వాన్ని ప్రదర్శించడానికి సమయం ఆసన్నమైందని, ప్రస్తుత ఉద్యమంలో అవకాశం వున్నంతవరకు తమ పాత్రను వారు నిర్వహించాలని ఆయన కోరారు.

'ఉపన్యాసాలను మాని స్వస్థలాలకు వెళ్ళి పనిచేయండి'

ఆంధ్రోద్యమ నాయకులకు విద్యార్థులు, యువకుల హితవు

విజయవాడ, ఫిబ్రవరి 11— ఆంధ్ర యువజన కార్యాచరణ సమితి ఉపాధ్యక్షులు శ్రీ బి. ఇంద్రమోహనరెడ్డి, విద్యార్థి ఐక్య కార్యాచరణ సమితి ఉపాధ్యక్షులు శ్రీ కె. ప్రసాదరావు ఒక సంయుక్త ప్రకటనలో ఈ కింది విధంగా తెలియచేశారు:

"ఆంధ్రోద్యమం నాయకులు ఇక ఉపన్యాసాలను విరమించి సక్రమమైన కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు దగ్గరగావుండి నాయకత్వం వహించవలసినదిగా కోరుతున్నాం.

ఇప్పటివరకు ప్రజలు అనేక ఉపన్యాసాలు విన్నారు. విన్నదానిని అమలుజరపడానికి ఎదురుచూస్తున్నారు.

నాయకులు ఎక్కడి కక్కడ వున్నవారి సొంత జిల్లాలకుచేరి కార్యక్రమాన్ని నిర్వహించాలి

కొన్ని జిల్లాలలో ప్రజలు నాయకత్వం కొరకు ఎదురుచూస్తున్నారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం వచ్చేవరకు ఉపన్యాసాలను మాని, అనవసరమైన ప్రకటనలు చేయక, వారి వ్యక్తిత్వాలలో వుండి ఉద్యమాన్ని నిర్వహించవలసిన విజ్ఞప్తి చేస్తున్నాము."

ఉద్యమ ఉధృతికి ఆది ఆంధ్ర సేన దీక్ష

నరసారావుపేట, ఫిబ్రవరి 11— అఖిల ఆంధ్రసేన రైల్వే ఫిష్ ప్లేట్లు తొలగించడం, తదితర పద్ధతులను అమలుపరచి ఉద్యమాన్ని ఉధృతం చేయవచ్చునని, కనుక ప్రజలు ఇకనుంచి రైళ్ళలో ప్రయాణం చేయవద్దని ఆది ఆంధ్రసేన నాయకులు శ్రీ టి. అమృతరావు, శ్రీ డి. నాంచారయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఉద్యమం స్వాతంత్ర్యోద్యమం కాలంలోనే జరిగిందని వారన్నారు.

రైల్వే అధికారులు ఫిబ్రవరి 12 నుంచి విరవధికంగా అన్ని రైళ్ళను రద్దు చేసుకోవడం మంచిదని వారన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడేవరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని కూడా వారు తెలిపారు.

ఢిల్లీలో ఆంధ్ర మంత్రులు, ప్రధాని నివాస భవనాలముందు సత్యాగ్రహాలు జరపాలన్న నిర్ణయాన్ని ప్రస్తుతానికి రద్దుచేసినట్టు వారు తెలిపారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వంటి నాయకులు అహింస గురించి ఎన్ని విజ్ఞప్తులు చేసినప్పటికి పరిస్థితి ఇపుడు చేయిదాటి పోయిందని వారు తెలిపారు. సాధారణ పరిస్థితులు నెలకొల్పడానికి ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించడమే కేంద్రానికి గల మార్గమని వారన్నారు.

ఉద్యమ నాయకులు అజ్ఞాతవాసానికి వెళ్ళి గెరిల్లా పద్ధతులలో ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని ఆది ఆంధ్రసేన కార్యాచరణ సమితి రహస్య సమావేశం విజ్ఞప్తి చేసింది. నాయకులు అరెస్టయి జైళ్ళలో ప్రశాంతంగాకూర్చుంటే ఉద్యమం బలహీన పడుతుందని సమావేశం హెచ్చరించింది

శ్రీ టి. అమృతరావు, సంజీవయ్య బ్రిగేడ్ నాయకులు శ్రీ డి. నాంచారయ్య మొన్న ఇక్కడి ఆది ఆంధ్రసేన కార్యాచరణ సమితి సమావేశం వందరంగా పత్రికా ప్రకటనచేస్తూ, అహింసాయుత పద్ధతులలో ఉద్యమాలను నిర్వహించడం ఆంధ్రప్రాంతం ప్రజలకు కొత్తదాని పేర్కొన్నారు.

ఆంధ్రులు ఏప్పుడూ అహింసామార్గాన్ని అవలంబిస్తారని, బతేకేంద్రం ప్రస్తుత ఉద్యమాన్ని ప్రజాయుద్ధమంగా గుర్తించి ప్రత్యేక రాష్ట్రాన్ని వెంటనేయడంలో విలంబమైనందున వారు హింసామార్గాన్ని అవలంబించవలసి వస్తున్నదని వారు అన్నారు.

ఆంధ్ర సమస్య పరిష్కారానికి రాష్ట్రపతి కృషి

శ్రీ తుర్లపాటికి లేఖ

విజయవాడ, ఫిబ్రవరి 11— ఆంధ్ర సమస్య పరిష్కారానికి తాను చేయగలిగినదంతా చేయడానికి ప్రయత్నిస్తున్నానని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి వత్తికా రచయిత శ్రీ తుర్లపాటి కుటుంబరావుకు స్వయంగా వ్రాసిన లేఖలో తెలియజేశారు.

ఆంధ్రోద్యమం అపూర్వమైన ప్రజోద్యమమని ఏవరిస్తూ, ప్రజా వాంఛితాన్ని కేంద్రప్రభుత్వం మన్నించేటట్టు తనవంతు కృషిని వినియోగించవలసిందిగా శ్రీ కుటుంబరావు చేసినవిజ్ఞప్తికి సమాధానంగా రాష్ట్రపతి ఈ లేఖ వ్రాశారు.

'ఆలస్యం తగదు'

శ్రీ జి. ఎస్. రాజు హితవు

విజయవాడ, ఫిబ్రవరి 11— కానన మండలి మాజీ ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు ఈ కింది విధంగా తెలియచేశారు:

"అపూర్వమైన ప్రజోద్యమంగా రూపొందిన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమంనానాటికి తీవ్రతరమవుతున్నది. ఆంధ్ర ప్రాంతంలో అదాలగోపాలం కోరుతున్న కోర్కెను నెరవేర్చడంలో ఆలస్యం జరిగిన కొద్దీ ఆంధ్ర ప్రాంతానికి, చివరికి మొత్తం దేశానికి అనేక రూపాలలో కష్టనష్టాలు తప్పవు.

ఈ పరిస్థితి తక్కువపరచడానికి కేంద్ర ప్రభుత్వం ఇదివరకే చర్యలు తీసుకొని వుండవలసింది. ప్రజాభీష్టాన్ని మన్నించి, రాష్ట్రంలోని ఉభయ ప్రాంతాల శ్రేయస్సు దృష్ట్యా వెంటనే రాష్ట్ర విభజన జరపడం కేంద్ర ప్రభుత్వం తక్షణ కర్తవ్యం.

ఈ విషయంలో ఎంతగా ఆలస్యం జరిగితే, అది కాంగ్రెసు పార్టీకే అంతగా అలస్యం జరిగితే, అది కాంగ్రెసు పార్టీకే అంతగా నష్టమని, కాంగ్రెసు అగ్రనాయకులకు మనవి చేస్తున్నాను."

విజయవాడలో ఇటీవల శ్రీ దేవి ఆయిల్ మిల్స్‌వద్ద శ్రీ అక్కినేని భాస్కరరావు జై ఆంధ్ర పతాకం ఆవిష్కరించినప్పటి దృశ్యం

పామర్రులో ఫిర్కా ఎన్.జి.ఓ.లకు బియ్యం పంపిణీ

డాక్టరు రావెళ్ళ సీతారామస్వామి పర్యవేక్షణలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పామర్రు, ఫిబ్రవరి 11 — కృష్ణాజిల్లా పామర్రు ఫిర్కా గ్రామాలలోగల యన్. జి. ఓ.లకు 200 మందికిపైగా ప్రతివ్యక్తికి అరకిలో బియ్యం ఉచిత సహాయంక్రింద అందచేసే కార్యక్రమాన్ని స్థానిక ప్రముఖ డాక్టరు శ్రీ రావెళ్ళ సీతారామస్వామి చేపట్టారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జూరు పరం, పవుర్రు, పెరికేపల్లి, రిమ్మనపూడి, అడ్డాడ గ్రామస్థులు ధాన్యాన్ని శ్రీ డాక్టరుగారికి అందజేయగా, ఎన్. జి. ఓ. లకు 80 మందికి ప్రతి వ్యక్తికి అరకిలోబియ్యం ఉచిత సహాయంగా శ్రీ రావెళ్ళ సీతారామస్వామి పర్యవేక్షణలో పంపిణీచేశారు.

కురుమద్దాలి గ్రామస్థులు ప్రోగుచేసిన బియ్యం 30 మంది ఎన్. జి. ఓ.లకు డాక్టరు శ్రీ వేములపల్లి వెంకటేశ్వరరావు అరకిలోచొప్పున పంపిణీచేశారు.

కనుమూరు గ్రామంలో గ్రామపర్చంచ్ కోటేశ్వరరావు 40 మంది ఎన్. జి. ఓ.లకు అరకిలో బియ్యం చొప్పున పంపిణీచేశారు.

పెదమద్దాలి గ్రామస్థులు ప్రత్యేకంగా 40 బస్తాల ధాన్యం ప్రోగుచేసి, సమితి ప్రెసిడెంటు శ్రీ అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావుకు ఎన్. జి. ఓ.ల సహాయార్థం అందజేశారు.

ఈ సహాయ కార్యక్రమంవల్ల పామర్రు ఫిర్కా ఎన్. జి. ఓ.లు తమ అమితానందాన్ని ప్రకటిస్తున్నారు.

'ప్రభుత్వంకంటే ప్రజాశక్తి మిన్న'

అరెస్టులపై శ్రీ యలమంచిలి చంద్రశేఖర్ విమర్శ

విజయవాడ, ఫిబ్రవరి 11— ఒకప్రక్కన సంప్రతింపులంటూ, మరొక ప్రక్క ఉద్యమనాయకులను మూకుమ్మడిగా నిర్బంధించడం అత్యంత గర్హనీయమని, ఇది ప్రభుత్వం కుటిల రాజనీతికి చిహ్నం అని ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి కార్యవర్గం సభ్యులు శ్రీ యలమంచిలి చంద్రశేఖర్ విశదీకరించి విమర్శించారు.

నాయకుల అరెస్టులవలన ప్రజా ఉద్యమాన్ని అణచగలమని భావించడం కేంద్ర ప్రభుత్వం కేవలం ఆత్మవంచన చేసికొనడం మాత్రమే అని, కాంతియుత ఉద్యమాన్ని ఈ విధంగా పైశాచిక శక్తితో అణచదానికి ప్రయత్నించడంవలన కలిగే దారుణ పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యతవహించవలసివుంటుందని శ్రీ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

బొడ్డపాడులో సభ

బొడ్డపాడు, ఫిబ్రవరి 11— మొన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభకు శ్రీ యలమంచిలి చంద్రశేఖర్ అధ్యక్షతవహించారు. శ్రీ గొతు లచ్చన్న జైఆంధ్ర జెండాను ఆవిష్కరించారు.

ప్రస్తుతంజరుగుతున్న పోరాటం ఆంధ్రుల గౌరవ ప్రతిపత్తికి సంబంధించినదని, దీని నెవరు అనుకూలించి శ్రీ లచ్చన్న చెప్పారు.

శ్రీ తుమ్మల చౌదరి, కుమారి సమత, శ్రీ వి. వెంకటేశ్వరరెడ్డి కూడా సభలో ప్రసంగించారు.

శ్రీ అక్కినేని భవాని ప్రసాద్ వందన సమర్పణ చేస్తూ బొడ్డుపాడు గ్రామ ప్రజలు తరపున ప్రథమ కిస్తీ కింద ఏడి బస్తాల ధాన్యాన్ని ఎన్. జి. ఓ.ల సంక్షేమానికి ఆంధ్ర ప్రజా పరిషత్తు విజయవాడవారికి శ్రీ లచ్చన్న ద్వారా అందచేశారు.

ఘటప్రభ, మల్లప్రభ ప్రాజెక్టుల కొత్త అడ్మినిస్ట్రేటర్‌గా నియమితులైన శ్రీ పి. ఆర్. దుర్గాసి ఫిబ్రవరి తొమ్మిదవ తేదీన మాట్లాడుతూ, ఈ రెండు ప్రాజెక్టులు పూర్తి అయినప్పుడు అనివంగా పడిఉన్న ఎకరాలు టూరు సాగులోకి రాగలదని అందవా వేస్తున్నట్టు తెలియజేశారు.

సంయుక్త సైనిక బృందంపై దాడులు

—దక్షిణ వియత్నాంలో

వైగాన్ ఫిబ్రవరి 11— ఉత్తర వియత్నాం పరిశీలకులపై నిన్న జరిగిన దాడిని గురించి దర్యాప్తు జరిపే ముగ్గురు సభ్యులతో కూడిన జాయింట్ మిలిటరీ కమిషన్ దాన్‌మిథౌట్ వెళ్ళింది. ఈ దాడిలో ఇద్దరు అధికారులకు గాయాలు తగిలాయి.

దాన్‌మిథౌట్‌లో జరిగిన సంఘటనపట్ల వైగాన్ పైనిక ప్రతినిధివర్గం నాయకుడు జనరల్ ఎన్‌గోలా విచారం వ్యక్తపరచారని దక్షిణ వియత్నాం ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఈ దాడిగురించి ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గం అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు అధికారపూర్వకంగా ఆరోపణ పంపింది.

దక్షిణ వియత్నాంలో ప్రభుత్వానికి మద్దతునిస్తున్న ప్రజల కొందరు అక్కడి పరిశీలనకై వచ్చిన ఉత్తర వియత్నాం ప్రతినిధులపై రాళ్ళు రువ్వి గాయపర్చడంతో దక్షిణ వియత్నాంలోకి పరిశీలక బృందాలను సంపడాన్ని తాత్కాలికంగా రద్దుచేస్తున్నట్టు మేజర్ జనరల్ డిక్సాంగ్‌హో తెలిపారు.

దక్షిణ వియత్నాం, ఉత్తర వియత్నాం, అమెరికా ప్రతినిధులతో కూడిన సంయుక్త పైనిక ప్రతినిధివర్గం దక్షిణ వియత్నాం సెంట్రల్ హైల్యాండ్స్‌లోని దాన్‌మిథౌట్ వెళ్ళినపుడు అక్కడికొందరు పౌరులు ప్రతినిధివర్గంపై రాళ్ళుచువ్వారు ఫలితంగా ఇద్దరు ఉత్తర వియత్నాం ప్రతినిధులకు తీవ్రంగా గాయాలు తగిలాయి

లావోస్‌లో అమెరికా బాంబుల దాడులు

లావోస్‌లో అమెరికా ఇవ్వాడు నడుపుతున్న 280 విమానాలద్వారా బాంబులు వేస్తున్నట్టు అమెరికా రక్షణశాఖ కార్యాలయం ప్రకటించింది. అయితే ఎలక్ట్రాన్‌పై బాంబులు వేస్తున్నదీ తెలుపడానికి కార్యాలయం నిరాకరించింది.

జనవరి 27 వియత్నాంలో యుద్ధవిరమణ జరిగిన అనంతరం కూడా కొందరు అమెరికన్ పైలట్లు తప్పిపోయివుండవచ్చని పెంటగన్ పేర్కొంది.

2,388 సార్లు ఒప్పందం అతిక్రమణ

వియత్నాంలో యుద్ధవిరమణ ఒప్పందం అనంతరం ఇప్పటి వరకు ఉత్తర వియత్నాం కమ్యూనిస్టు సేనలు 2 388 సార్లు ఒప్పందాన్ని ఉల్లంఘించాయని దక్షిణ వియత్నాం ప్రభుత్వం ఆరోపించింది.

కిసింజర్ హానోయ్ రాక

ఉత్తర వియత్నాం నాయకులతో యుద్ధ విరమణ ఒప్పందాన్ని గురించి చర్చించే నిమిత్తం ప్రెసిడెంట్ నిక్సన్ సలహాదారుడు హెన్రీ కిసింజర్ హానోయ్ చేరుకున్నారు.

"భుట్టోతో శిఖరాగ్ర సమావేశానికి అవకాశాలు లేవు"

ప్రధాని ఇందిర ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11— పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టోతో వెంటనే శిఖరాగ్ర సమావేశానికి అవకాశాలు లేవని నిన్న అఖిలభారతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన ప్రజలకు బహిరంగ సభలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సమాధానమిచ్చారు.

ఒక ఆసియా అసెంబ్లీలో వియత్నాం గురించి తాను చేసిన వ్యాఖ్యలు పర్యవసానాన్ని ప్రపంచపెట్టడానికి ఉద్దేశించినట్టుగా కావని ప్రధాని చెప్పారు.

"అది నా అభిప్రాయం కాదు అని అదే సందర్భంలో నేను బహిరంగా చెప్పాను" అని అఖ్నూర్ నుంచి తిరిగివచ్చిన శ్రీమతి గాంధి చెప్పారు.

వియత్నాం సమస్యపై అఖ్నూర్‌లో తాను చేసిన ప్రసంగంపై అమెరికా హర్షం ప్రకటించడంపై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అఖ్నూర్‌లోగాని, ఢిల్లీలో కాని ఎట్టి వ్యాఖ్యానం చేయలేదు

అది చాల సున్నితమైన సమస్య అని, ఎట్టి ప్రకటన చేసినా, అది మరింత చిక్కులకు దారితీయొచ్చని అఖ్నూర్‌లో ఒక పత్రికా గోష్ఠిలో చెప్పాడు.

ఆసియా అసెంబ్లీలో తన ప్రసంగంపై అమెరికా విమర్శను గురించి ప్రస్తావిస్తూ, "అపోహలు ఎంత త్వరగా ఎర్పడగలవో ఈ సంఘటన తెలుపుతున్నది" అని శ్రీమతి గాంధి చెప్పారు

భుట్టోతో సమావేశానికి అవకాశాలు కలవా? అని అఖ్నూర్‌లోను, న్యూఢిల్లీలోను పత్రికలవారు ప్రశ్నించారు.

"ఇప్పుడైతే భుట్టోతో చర్చలకు అవకాశం లేదు" అని మాత్రం అఖ్నూర్‌లో చెప్పారు.

ఇండియా, పాకిస్తాన్ బంగ్లాదేశ్ శిఖరాగ్ర సభ జరగవచ్చునని రాజధానిలో సమితి ప్రధాని కాన్ఫరెన్స్ కట్టు వార్తలు చేసిన ప్రకటనను ప్రధాని ధృవీకరించినట్లుగా "అది చెప్పడం కష్టం" అని శ్రీమతి గాంధి బదులు చెప్పారు.

బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించక ముందే శిఖరాగ్ర సమావేశం జరిగే అవకాశాలు కలవా? అని ఒక విలేకరి ప్రశ్నించగా, అవి బంగ్లాదేశ్ నాయకులపై ఆధారపడి వుంది

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య కొన్ని సమస్యలు వున్నాయి. వాటిని పరిష్కరించుకొనవలసి వుంది. బంగ్లాదేశ్, పాకిస్తాన్‌ల మధ్య పరిష్కారం కావలసిన సమస్యలు కొన్ని వున్నాయని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

రష్యాకు ఎగుమతుల అభివృద్ధికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11— ఎగుమతి లక్ష్యంకు ఉద్దేశించిన కొన్ని ఉత్పత్తి రంగాలలో వర్తుబాట్లుచేసుకునేనిమిత్తం సోవియట్ యూనియన్‌తో దీర్ఘ కాలిక అంగీకారానికి రావడానికి ఇండియా సంసిద్ధతను వ్యక్తం చేసింది.

ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక సహకారంపై ఇండో-సోవియట్ ఉన్నతాధికార సంఘం తొలి సమావేశంలో కేంద్ర ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ డి. పి. ధార్ ఈ విషయం వెల్లడించారు.

కొన్ని ప్రాంతాలలో ఇప్పటికే పని ప్రారంభించామని, పరిశీలిస్తామని, అభివృద్ధి సాధించగలమని శ్రీధార్ అన్నారు. ఇందుకుగాను ఎగుమతులు పక్రమంగా అమలుజరిపే కార్యక్రమాలు పరస్పర సాధ్యత విషయంలో శ్రద్ధ అవసరమని అయన చెప్పారు.

ఎగుమతి కార్యక్రమాలు, ఉత్పత్తుల సాధ్యత సాధించగలమని, ఇండియా గతంలోను భవిష్యత్తులో వచ్చే ఇబ్బందులను గుర్తించేందుకు సిద్ధంగా వుందని శ్రీ ధార్ అన్నారు.

ఇండియా, రష్యాల మధ్య పెద్ద ఎత్తున వాణిజ్య సంబంధాల విస్తరణకు అవకాశం వుందని అయన చెప్పారు.

సోవియట్ ప్రతినిధివర్గం అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. స్కెచ్‌కోవ్ మాట్లాడుతూ, ఇరుదేశాల మధ్య స్నేహ, సహకారాల విస్తరించేసుకున్న 20 ఏళ్ళ ఒప్పందాన్ని ప్రస్తావించారు.

ఈ ఒప్పందంవల్ల ఇరుదేశాల మధ్య దీర్ఘకాలం ఎవర్వర సహకారాన్ని విస్తరించుకోడానికి వీలుకలుగుతుందని అయన తెలిపారు. ఇండియాతో దీర్ఘకాలిక సహకారాన్ని ఏర్పాటు చేసుకోవల్సిన్న సోవియట్ ప్రధాని కోసిగిన్ వ్యాఖ్యలను అయన ప్రస్తావించారు.

17 సంవత్సరాల క్రితం తమదేశం ఒక ప్రాజెక్టు నిర్మించి ఇండియాకు సహాయపడింది. ఇపుడు 90 కి పెగా వారిశ్రామిక, ఇతర ప్రాజెక్టులకు సోవియట్ వాంకేతిక సహకారం అందజేస్తున్నదని స్కెచ్‌కోవ్ అన్నారు.

దాపడిపాలెంలో హరిజనులకు నిరాహారదీక్షలు

నెల్లూరు, ఫిబ్రవరి 11 — ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోరుతూ పట్టణంలోని కొమిడిపాలెంకుచెందిన హరిజనులు, హరిజన క్రైస్తవులు గతనెల 28 వ తేదీన రిలేనిరాహార దీక్ష శనివారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళలుకూడా పాల్గొంటున్నారు.

మొన్న సుమారు 500 మంది బస్సులలో జైఆంధ్ర నినాదాలు చేస్తూ పట్టణంలో ఊరేగింపు జరిపారు. ప్రత్యేక రాష్ట్రం కావాలని వారు కోరారు.

కావలి లయన్స్ క్లబ్‌చే ఉచిత వైద్యశాల నిర్వహణ

కావలి, ఫిబ్రవరి 11— పట్టణ లయన్స్ క్లబ్ స్థానిక మునిసిపల్ కార్యాలయంలో గతనెల 28 వ తేదీ నుంచి ఉచిత వైద్యశాలను నిర్వహిస్తున్నది. అందు డాక్టర్ స్థిత్రల వారిగా సేవలు చేస్తున్నారని క్లబ్ అధ్యక్షుడు డాక్టరు వెంకట్రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

రోజూ 400మందిరోగులు వైద్యం చేయించుకుంటున్నారు. మెడికల్ కిట్ పేనీలు, మెడికల్ పాపులు మందులను ఉచితంగా ఇస్తున్నాయి. ప్రజలు కూడా విరాళాలు ఇస్తున్నారు.

బుద్ధవరంలో లారీకి నిప్పు

గన్నవరం, ఫిబ్రవరి 11— కృష్ణాజిలా బుద్ధవరంలో మొన్న తెల్లవారుజామున ఏడ్ మిక్సింగ్ ప్లాంట్‌కు చెందిన లారీకి లారీలో కొందరు నిప్పు పెట్టారని ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ ఆర్. కోటేశ్వరరావు తెలియచేశారు.

ఈ లారీని గ్యారేజీలో వుంచి, గ్యారేజికి కాపలా కూ

ఆంధ్రప్రదేశ్‌లో మామూలు పరిస్థితులు ఏర్పడడానికి చర్యలు

కేంద్రానికి తమిళనాడు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 11— ఆంధ్రప్రదేశ్‌లో త్వరగా మామూలు పరిస్థితులు ఏర్పడడానికి చర్యలు తీసుకోవాలని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి విన్న కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గవర్నరు ప్రసంగంపై నిన్న రాష్ట్ర శాసనసభలో జరుగుతున్న చర్చలో ఐక్యం కలిగించుకొని, తమిళనాడులోని థర్మల్ స్టేషన్లకోసం ఆంధ్రప్రదేశ్ ఎగుమతిచేసే 30 వేల టన్నుల బొగ్గు, ఆంధ్రప్రదేశ్‌లో ఆందోళన ఉధృతంగా రవాణా కాకుండా నిలిచిపోయిందని ఆయన చెప్పారు. ఇందువల్ల ఇప్పటికే కష్టంగావున్న విద్యుత్ సప్లయి పరిస్థితి మరింత తీవ్రమౌతుందని ఆయన అన్నారు.

డి. ఎం. కె. ప్రతినిధి వర్గం

త్వరలో రాయలసీమ జిల్లాలలో పర్యటన

కడప, ఫిబ్రవరి 11— ప్రత్యేక ఆంధ్రోద్యమం పందర్భంగా డి. ఎం. కె. ప్రతినిధి వర్గం ఒకటి మద్రాసునుంచి బయలుదేరి రాయలసీమ జిల్లాలలో త్వరలో పర్యటించనున్నది. ఫిబ్రవరి 14 వ తేదీన మొదటి బహిరంగ సభలో ఆ ప్రతినిధివర్గ సభ్యులు ప్రసంగిస్తారని తెలుస్తున్నది.

ఆంధ్ర డి. ఎం. కె. ఆహ్వానంపై ఈ ప్రతినిధివర్గం వస్తున్నది.

సోషలిస్టు ప్రతికూల ధోరణిలో అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణపై మంత్రి పదవి నుంచి మాత్రమే కాక కాంగ్రెసు పార్టీ నుంచి కూడా శ్రీ చెన్న బసప్ప రాజీనామా చేయాలని కోరుతూ మైసూరు యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శికి శ్రీ ఎస్. ఎం. బాన్ ఒక ప్రకటన చేశారు.

కాంగ్రెస్ అధిష్ఠానవర్గంతో ఆంధ్ర, తెలంగాణా నాయకుల సమగ్ర చర్చలు

ప్రత్యేకాంధ్ర కాంగ్రెస్ నాయకులతో శనివారం నాటి సంభాషణల అనంతరం పరిణామం

ఉభయప్రాంతాల మాజీమంత్రులకు హైకమాండ్ ఆహ్వానాలు: సుబ్బారెడ్డితో ఫోన్‌లో తానే మాట్లాడినట్టు యాదవ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10— ఆంధ్రలో ప్రస్తుత ఎరిగాలు గురించి నేడిక్కడ ప్రత్యేకాంధ్ర కాంగ్రెస్ నాయకులకు, కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికిమధ్య చర్చలు ప్రారంభమైనాయి. ఇదే సమయంలో ఈ చర్చలు, ఇటు అధిష్ఠానవర్గానికి, అటు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల నాయకులకు మధ్య సమగ్ర చర్చలకు దారితీయగలవని సూచనప్రాయంగా తెలియవచ్చింది.

రాష్ట్రంలో ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించే ఉద్దేశ్యంతో చర్చల కోసం అధిష్ఠానవర్గం తరపున ఆహ్వానాలు. ఉభయ ప్రాంతాలకు చెందిన మాజీ మంత్రులకు వెళ్ళినట్టు తెలుస్తున్నది.

ఆంధ్రకు చెందిన మాజీ మంత్రులు శ్రీయుతులు బసిరెడ్డి, కృష్ణమూర్తి నాయుడు మూరిరాజులతో నిన్నరాత్రి ఇక్కడికి చేరిన ప్రతినిధివర్గం కాంగ్రెసు ప్రెసిడెంట్ శ్రీ శర్మతోను, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యాదవ్‌తో చర్చలు జరిపారు.

శ్రీ యాదవ్‌తో చర్చల అనంతరం పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ బసిరెడ్డి తమ చర్చలలో "ఇటీవల పరిణామాల చరిత్ర" వివరించినట్టు తెలిపారు.

పోతే శ్రీ బసిరెడ్డి, ప్రత్యేకాంధ్ర సాధక కార్యాచరణ సంఘం నాయకుడు. మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డికి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి అంటే అమితమైన గౌరవం కలదని కూడా కాంగ్రెసు అధ్యక్షునికి తెలిసినట్టు అభిజ్ఞవర్గాలు తెలిపాయి.

ప్రధానితో భేటీకి శ్రీ సుబ్బారెడ్డి విముఖంగా వున్నారా" అని విలేకరులు అడుగగా ప్రధానితో భేటీ చేయడానికి శ్రీ సుబ్బారెడ్డికి అభ్యంతరం ఏమీ లేదనీ శ్రీ బసిరెడ్డి పేర్కొన్నారు.

శ్రీ చల్లా, మునిస్వామిల ఢిల్లీ యాత్ర

మరి ఇద్దరు మాజీ మంత్రులు. ప్రత్యేక రాష్ట్రవాద నాయకులైన శ్రీయుతులు చల్లా సుబ్బారాయుడు, డి. మునిస్వామి కూడా ఈ రాత్రికే ఇక్కడ చర్చలలో పాల్గొనడానికి దుకు రాగలరని అనుకుంటున్నారు.

"శ్రీ సుబ్బారెడ్డితో ఫోన్‌లో మాట్లాడింది నేనే"

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, అధిష్ఠానవర్గం ఆహ్వానాన్ని శ్రీ సుబ్బారెడ్డికి ఫోన్‌లో తెలియజేసింది తానేనని చెప్పారు.

తన సంభాషణలో ఒకరైన శ్రీ తివారీ ఫోన్‌కాల్ బుక్ చేసివున్నందున కొంత గందరగోళం ఏర్పడినదని, వి జా ని శ్రీ సుబ్బారెడ్డితో ఫోన్‌లో మాట్లాడింది తానేనని శ్రీ యాదవ్ వెల్లడించారు.

తెలుగు సినీ పరిశ్రమ దారుల భూరివిరాళం

బెజవాడ మెడికల్ అసోసియేషన్ ఉచిత వైద్యశాలకు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 11— విజయవాడ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహింపబడుతున్న ఉచిత వైద్యశాలకు మందుల కొనుగోలు నిమిత్తం తెలుగు సినీ పరిశ్రమ మానవతావిధి మద్రాసువారి తరపున స్థానిక విజయవిక్రయ శ్రీ దారా సత్యనారాయణ నెలకు ఉదయం మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఉప్పలపాటి వెంకటరత్నంకు అయిదువేల రూపాయల చెక్కును అందచేశారు.

డాక్టర్ వెంకటరత్నం చెక్కును అందుకొని 'తెలుగు సినీపరిశ్రమ' వారికు మెడికల్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతను తెలియచేశారు.

మెడికల్ అసోసియేషన్ ఉచితవైద్యశాల నిర్వహణకు ఈ దిగువ తెలియపరచినవారు కూడా ఉదారంగా విరాళాలు,మందులు ఇచ్చినందుకు డాక్టర్ ఉప్పలపాటి వెంకటరత్నం కృతజ్ఞతలు తెలియచేశారు:

అటోసిగార్ అటోమొబైల్ సెక్షీషియన్లు 1116 రూపాయల పిలుపగల మందులు, విజయవాడ అటోనగర్ సన్‌రైట్ వర్క్సు 200 రూపాయల రొక్కం, విజయవాడ ఫుట్‌వేర్ మర్చంట్సు 516 రూపాయల రొక్కం.

మోటారు వాహనాల పన్ను గడువు

పొడిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 11—

ఆంధ్ర జిల్లాలలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంకోసం జరుపుచున్న ప్రజా ఉద్యమం వల్ల మోటారు వాహనములు తిప్పుటకు అటంకములు కలుగుటవల్ల ఆపరేటర్లు అనేక రకాల నష్టములకు గురవుతున్నారని కృష్ణాజిల్లా ట్రక్కు ఆపరేటర్ల సంఘం, కృష్ణాజిల్లా సిటీబస్ ఆపరేటర్ల సంఘం వేరొక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నది.

ప్రభుత్వం కూడా పై ఉద్యమం తీవ్రత వల్ల ఆర్. టి. సి. బస్సులను, రైళ్ళను నిలిపివేశారని. మోటారు ఆపరేటర్లు పన్నులు కూడా కట్టలేని స్థితిలో వున్నారని, కాబట్టి ప్రభుత్వం పన్నులుకట్టుటకు మార్చి 15 వ తేదీవరకు గడువు పొడిగించాలని ఆ సంఘాలు విజ్ఞప్తిచేశాయి.

శ్రీ పూసపాటి బుచ్చినీతారామ చంద్రరాజు మరణం

విజయనగరం, ఫిబ్రవరి 11— ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు శ్రీ పూసపాటి బుచ్చినీతారామ చంద్రరాజు తమ 87 వ ఏట మొన్న జొన్నవలసలో మరణించాడు.

నిడదవోలులో 1000 మంది నిరశనదీక్ష

నిడదవోలు, ఫిబ్రవరి 11—విద్యార్థులు ఎన్. జి. ఓ. లు ఉపాధ్యాయులు, గెజిటెడ్ ఆఫీసర్లు, న్యాయవాదులు, మహిళలు, దాలికలతోసహా సుమారు వెయ్యిమందిపైన సత్యాగ్రహ శిబిరంవద్ద ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ సామూహిక నిరశనదీక్షలు కొనసాగించారు.

తరువాత గాంధి విగ్రహంవద్ద బహిరంగ సభ జరిగింది.

3500 మందితో మౌన ప్రదర్శన

ప్రత్యేకాంధ్ర కోరుతూ ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలి ఆధ్వర్యాన విజయవాడలో ఊరేగింపు

విజయవాడ, ఫిబ్రవరి 10— ప్రత్యేకాంధ్ర కోరుతూ పోలీసు కాల్పులలో మరణించిన వారివద్ద సంతాపం ప్రకటిస్తూ ఆంధ్ర ఫిలిం వాణిజ్యమండలి ఆధ్వర్యాన నేటి ఉదయం ఛాంబర్ కార్యాలయంనుంచి మౌన ప్రదర్శన జరిగింది.

మృతవీరుల స్మృతి చిహ్నాన్ని పట్టుకుని ఊరేగింపు జరిపారు.

ఈ ప్రదర్శనలో ఫిలిం డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, ప్రెస్ అడ్వర్టయిజర్స్ సంఘం వారు, బ్యానర్ డిపార్ట్‌మెంటువారు, కళాకారుల సంఘం, సినీ ఉద్యోగుల సంఘాల వారు ఇతరులు పాల్గొన్నారు.

ఊరేగింపు ప్రభుత్వ ఆస్పత్రిరోడ్డు, కెనాల్‌రోడ్డు, మెయిన్‌బజారు, పాండ్యారోడ్డు, లోతిడి, బందరురోడ్డు మీదుగా పి డబ్ల్యు డి. గ్రౌండ్ వరకుజరిగింది. ఊరేగింపులో మొత్తం 35 వందల మంది పాల్గొన్నారు.

పి. డబ్ల్యు డి. గ్రౌండ్‌లో బహిరంగ సభ జరిగింది. మృతవీరుల కుటుంబాలకు సహాయం చేసే నిమిత్తం విరాళాలు వసూలు చేశారు.

శ్రీ లక్ష్మీనారాయణ పిక్చర్సువారు అక్కడి కక్కడే 116 రూపాయల విరాళం ఇచ్చారు. ఇవికాక ఇంకా 301 రూపాయలు అక్కడి కక్కడే వసూలు అయినవి.

శ్రీ జి. లక్ష్మణరావు మేనేజర్, ఉర్వశి, మేనక రు. 111 లు, మెస్సర్స్ శ్రీ ఫిలిమ్స్ రు. 116 లు, విజయాటాకీస్ సిబ్బంది. రు. 116 లు, అప్సర థియేటర్ రు. 116 లు అప్సర సిబ్బంది రు. 116 లు, మెస్సర్స్ అలంకార్ ఎంటర్‌ప్రైజర్స్ సిబ్బంది రు. 116 లు, ఈశ్వరి మహల్ సిబ్బంది రు. 111 లు, మెస్సర్స్ అలంకార్ థియేటర్ రు: 101 లు, విజయాపిక్చర్సు సిబ్బంది రు. 101 లు. శ్రీ మాదాతి సినిమా రు. 101 శ్రీ మారుతిసినిమా సిబ్బంది. రు. 81 లు, వెంకటేశ్వర సిబ్బంది. రు. 58 లు, జైహింద్‌టాకీస్ సిబ్బంది రు. 58లు. ఉర్వశి, మేనక సిబ్బంది రు. 51 లు. లక్ష్మీటాకీస్ సిబ్బంది రు. 51 లు. నేడుమహల్ సిబ్బంది రు. 51 లు, రామాటాకీస్ సిబ్బంది రు. 51 లు. దుర్గాకామందిరం సిబ్బంది రు. 51 లు. శ్రీనివాసమహల్ రు. 51 లు, అప్పారావు ఎలక్ట్రికల్స్ రు. 25 లు, సువర్ణ ఏజన్సీస్ రు. 11 = 16 లు. లక్ష్మి ఫిలిమ్సు సిబ్బంది రు 51 లు. ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలి గౌరవ కార్యదర్శి శ్రీ ఎం. సీతారామయ్య సతీమణి శ్రీమతి ఎం. ఎల్. కాపేశ్వరమ్మ రు 25 లు.

ఈ ఊరేగింపులో ఈ క్రింది సంస్థలు పాల్గొన్నాయి.

1. మెస్సర్స్ లక్ష్మి ఫిలిమ్సు. 2. లక్ష్మి కంబైన్స్. 3. నవయుగ ఫిలిమ్సు. 4. శ్రీ ఫిలిమ్స్. 5. విజయా పిక్చర్స్. 6. విజయ కంబైన్స్. 7. తారకరామా పిక్చర్స్. 8. అన్నపూర్ణా ఫిలిమ్స్. 9. లక్ష్మీనారాయణ 10. పూర్ణా పిక్చర్స్ (ప్రైవేట్ లిమిటెడ్) 11. ఈస్టిండియా ఫిలిమ్. 12. రాజశ్రీ పిక్చర్స్ (ప్రై లిమిటెడ్) 13. రాజశ్రీ పిక్చర్స్. 14. గౌతమి పిక్చర్సు. 15. మహాలక్ష్మి పిక్చర్స్. 16 కుమారస్వామిపిక్చర్స్. 17. అన్నపూర్ణ ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్సు. 18. అవిల్ ప్రభాన్ ఎంటర్‌ప్రైజెస్. 19. అపరాజిత ఫిలిమ్స్ 20. అజంతా ఫిలిమ్స్ 21. అనుఎమ పిక్చర్స్. 22 దాలాజి పిక్చర్స్. 23. చిత్రభారతి. 24. చిత్రాలయి. 25 కళ్యాణి పిక్చర్స్. 26. కనకదుర్గ ఫిలిమ్స్. 27. మోహన్ ఫిలిమ్స్. 28 మూర్తి పిక్చర్స్. 29. మహబూబ్ పిక్చర్స్ 30. నటరాజ పిక్చర్స్ 31. నవరంగ్ మూవీస్. 32. నిర్మలా ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్. 33. నోబుల్ ఎంటర్‌ప్రైజెస్. 34. పద్మావతి ఫిలిమ్స్. 35 రామకృష్ణా ఫిలిమ్స్. 36. వెంకటరమణ పిక్చర్స్. 37. శ్రీశైలా పిక్చర్స్. 38. ఎస్. ఎస్. ఫిలిమ్స్. 39. శ్రీదేవి పిక్చర్స్. 40. శ్రీ విజయలక్ష్మిఫిలిమ్స్. 41. వెంకటి పిక్చర్స్. 42. విశ్వశాంతి డిస్ట్రిబ్యూటర్స్. 43. వజయకృష్ణా ఫిలిమ్స్. 44. విజయసారథి ఫిలిమ్స్. 45. రహస్యఫిలిమ్సు.

సినిమా థియేటర్లు

నవరంగ్ (ఏ. సి.). అప్సర (ఏ. సి.). వెంకటేశ్వర (ఏ. సి.). ఉర్వశి (ఏ. సి.). మేనక (ఏ. సి). కనకదుర్గ (ఏ. సి.). శ్రీనివాసమహల్. నటరాజ (ఏ. సి.) ప్యాలెస్, రాజకుమారి టాకీస్. శ్రీ మారుతీ సినిమా. శేషమహల్. శ్రీ లీలామహల్. జైహింద్ టాకీస్. లక్ష్మీటాకీస్. విజయా టాకీస. కోదా పిక్చర్ ప్యాలెస్. అలంకార్ థియేటర్. శ్రీ దుర్గాకామందిరం. ఈశ్వర మహల్, దుర్గామహల్, శ్రీరామా టాకీస్.

అడ్వర్‌టైజింగ్ ఏజన్సీలు: లక్ష్మి అడ్వర్‌టైజర్స్. సువర్ణ ఏజెన్సీస్. లక్ష్మి ఎడ్వర్‌టైజర్స్. నవరంగ్ ఎడ్వర్‌టైజర్స్. అన్నపూర్ణా అడ్వర్‌టైజర్స్, తారకరామా అడ్వర్‌టైజర్స్. ఎస్ అడ్వర్‌టైజర్స్. విజయా ఎడ్వర్‌టైజర్స్. నవీన్ ఎడ్వర్‌టైజర్స్. గోల్డన్ ఎడ్వర్‌టైజర్స్, నేషనల్ లిథోగ్రాఫర్స్, పద్మనాభ ప్రింటింగ్‌వర్క్స్, గీతా అడ్వర్‌టైజర్స్.

బ్యానర్ల డిపార్టుమెంటు: దేవి బ్యానర్స్. బి. చిట్టయ్య (నరసయ్య). ఎస్. వి. ఎడ్వర్‌టైజర్స్, ఎస్. ఎస్. ఎడ్వర్‌టైజర్స్. నేషనల్ ఎడ్వర్‌టైజర్స్. కళా ఆర్ట్స్. కుమార్ ఆర్ట్స్. నీనా ఆర్ట్స్, స్కిన్ ఆర్ట్స్.

ఉపఖండం దేశాల మధ్య మామూలు సంబంధాలు

ఢాకాలో సంతృప్తికరమైన చర్చలు జరిపినట్టు కర్ట్‌వాల్డీమ్ వెల్లడి

ఢాకా, ఫిబ్రవరి 11—

ఉపఖండంలోని దేశాల మధ్య మామూలు సంబంధాల పునరుద్ధరణకు సంబంధించిన సమస్యలపై బంగ్లాదేశ్ నాయకులతో జరిపిన చర్చల ఫలితాల ఎట్ల బక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్డీమ్ సంతృప్తి వెల్లడించారు.

ఇటీవల పోలీస్ కాల్పులలో మరణించిన శ్రీ బొట్టా సూర్యప్రకాశరావు కుటుంబం సహాయార్థం ఆంధ్రకేసరి యువజన సమితి వారు 131 రూపాయలు పంపివారు.

ప్రత్యేకాంధ్ర ఉద్యమకారుల బెదిరింపు దృష్ట్యా వర్క్‌షాపుల వద్ద. ఇళ్ళవద్ద పికెటింగ్ దృష్ట్యా రైల్వే సిబ్బంది పనులకు హాజరై విధులు నిర్వర్తించడంలో విస్మయాయులుగా వున్నారు.

దక్షిణ మధ్యరైల్వే కార్మికసంఘ సమావేశంలో ఉద్యోగులకు, వారి కుటుంబాలకు తగిన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని రైల్వే అధికారులను విజ్ఞప్తిచేశారు.

దక్షిణ మధ్యరైల్వే ఉద్యోగుల సంఘం సమావేశంలో కూడా ఇట్లే విజ్ఞప్తి చేశారు.

ఉచిత వైద్యశాల

డాక్టర్ల సమ్మె మూలంగా ప్రభుత్వ ఆసుపత్రి మూడుపడడంలో ప్రారంభింపబడిన ఉచిత వైద్యశాలలో ఇంతవరకు 17 వందల మందికి చికిత్స చేశారు.

డాక్టర్ కె. శ్రీహరిరావు ఒక ప్రకటన చేస్తూ గుంటూరు, విశాఖ, రాజమండ్రి, వరంగల్ మెడికల్ కాలేజీల విద్యార్థులు ఈసందర్భంగా రోడ్డుపడుతున్నారని చెప్పారు.

సాంస్కృతిక వాహిత్య కళానికేతన కార్యదర్శి శ్రీ సత్తిరాజు (ప్రయుతులు మురియాల వెంకటరావు, ఎం.డి.బి.ఎస్.ఆర్. శర్మ, సంపత్‌కుమారం అసెంబ్లీలపట్ల విరసం తెలిపారు.

ఇటీవల ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పాటుచేయాలని కోరుతూ ప్రసంగించారు.

రాష్ట్ర ఆంధ్ర సేన ఉపాధ్యక్షుని అరెస్ట్

రాష్ట్ర సాధనకోసం ఎట్టి త్యాగాలకయినా సిద్ధంకావాలని శ్రీ సూర్యభాస్కరరావు విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 11— రాష్ట్ర ఆంధ్రసేన ఉపాధ్యక్షులు శ్రీ వి. సూర్యభాస్కరరావును పోలీసులు నేటి ఉదయం మండపేటవద్ద అరెస్టు చేశారు. ఈయనను అంతరంగిక భద్రతాచట్టం కింద అరెస్టు చేసి, రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపారు.

ఆంధ్రసేన ఆఫీసు వద్ద వందలాది ప్రజల సమావేశమధ్య ఆయనకు వీడ్కోలు చెప్పారు.

శ్రీ భాస్కరరావును క్రియుతులు వేగుల వీరరాజు, వల్లూరి రామకృష్ణబోదరి, తుమలేటి సుబ్బారావు, వేగుల రామస్వామి పుష్పమాలాలంకృతులను చేశారు.

వేలాది యువకులు పోలీసు జీపును కదలనివ్వకుండా అటకాయించారు. అయితే శ్రీ సుబ్బారావు, శ్రీ రామస్వామి విజ్ఞప్తిపై తరువాత జీపును వెళ్ళనిచ్చారు.

పోలీసుస్టేషన్ వరకు జీపులో వెళ్ళారు.

అరెస్టుకుముందు ఒక ప్రకటన చేస్తూ, రాష్ట్ర ఆంధ్రసేన మానించిన అరు సూత్రాలను అమలుజరపాలని ఆంధ్రసేన సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనకోసం ప్రతి ఒక్కడు ఎట్టిత్యాగానికైనా సిద్ధంకావాలని ఆయన అన్నారు.

శ్రీ సుబ్బారావు ప్రకటన

తూర్పు గోదావరిజిల్లా ఆంధ్రసేన కన్వీనర్ శ్రీ తుమలేటి సుబ్బారావు ఒక ప్రకటన చేస్తూ, సమ్మెచేస్తున్న ఎన్. జి. ఓ. లకు ఋణాలు ఇవ్వాలని బ్యాంకులకు విజ్ఞప్తి చేశారు. లేకపోతే తీవ్రమైన తర్కలు గెలకోవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

17వ తేదీ మొహరం రోజు ఆంధ్ర రాష్ట్ర సాధనకోసం ప్రత్యేక ప్రార్థనలు జరపాలని శ్రీ హసన్ అలీ ముస్లింలకు విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్ నుంచి యుద్ధ ప్రమాదం

మానెక్‌షా వివరణ

లండన్, ఫిబ్రవరి 11— పాకిస్తాన్ నుంచి ఇండియాకు ఇప్పటికి యుద్ధప్రమాదం వున్నదని ఫీల్డుమార్షల్ మానెక్‌షా చెప్పారు.

"మరింత బాధ్యతను వహించకొనగల సైనిక శక్తి వారికి వుందో, లేదో సందేహమే. అయితే,వారుమరికొన్నిప్రయత్నాలు చేయవచ్చు" అని ఆయన అన్నారు.

గార్డియన్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఇంకా ఇలా అన్నారు:

"వారి గర్వం అణగిపోయింది. వారు ఘోరపరాజయం పొందారు. ఇప్పుడప్పుడే వారు దానిని మరచిపోలేరు."

ఫ్రాంక్‌ఫర్ట్‌లో ముమ్మరంగా డాలర్ల అమ్మకం

ఫ్రాంక్‌ఫర్ట్, ఫిబ్రవరి 11— ప్రపంచ ఆర్థిక సంక్షోభం ప్రారంభమైన ఏడవ రోజున మొన్న పశ్చిమ జర్మనీ సెంట్రల్ బ్యాంకు 60 మిలియన్లలో 50 కోట్ల డాలర్లు కొనుగోలు చేయవలసి వచ్చింది.

అంతర్జాతీయంగా అంగీకరించిన 3.1000 మార్కులదర ద్వారా ఆపెరికా కరెన్సీ పడిపోకుండా చేయడానికి సెంట్రల్ బ్యాంకు నిన్న కొనుగోలుచేసిన డాలర్లతో గత వారం పశ్చిమ జర్మనీ కొనుగోలుచేసిన మొత్తం డాలర్లు అయిదు వందల కోట్లు.

పన్నుల సంస్కరణలు. 1973 బడ్జెట్టు గురించి చర్చించడానికి పశ్చిమ జర్మనీ ప్రభుత్వ నాయకులు నిన్న బాన్‌లో సమావేశమయారు.

సమీక్షలో సమైక్యతావాదుల సమావేశం

ఎం. ఎల్. ఎ. ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మధిర, ఫిబ్రవరి 11— నేటి ఉదయం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం స్థాయిలో సమైక్యతావాదుల సమావేశం ఎం. ఎల్ ఎ. శ్రీమతి దుగ్గినేని వెంకటరామమ్మ అధ్యక్షతన ఇక్కడి శ్రీ మిర్యాల నారాయణ గుప్త ఇంట జరిగినది.

రాష్ట్ర సమైక్యతను కాపాడడమేముఖ్యోద్దేశమని విరు తీర్మానించారు.

సర్వశ్రీ దుగ్గినేని వెంకయ్య, కోన విశ్వనాథం గుప్త, పుల్లకొండ వెంకట పుడుపోత్తం, అవధానుల వీరాంజనేయశాస్త్రి, దొనపాటి గురునాథం, చెరుకుమల్లి వెంకటేశ్వరరావు, తూములూరి నరసింహం, వంకాయలపాటి శ్రీనివాసరావు ప్రభృతులు సమావేశంలో మాట్లాడారు.

సుమారు నాలుగు వందలమంది సమావేశానికి హాజరుఅయ్యారు.

రేపల్లె ఎన్.జి.ఓ.లకు 300 బస్తాల ధాన్యం

సమితి ప్రెసిడెంటు ఆధ్వర్యాన సేకరణ

రేపల్లె, ఫిబ్రవరి 11— ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమంలో భాగంగా రేపల్లె తాలూకా ఆఫీసు ఎదురుగా జరుగుతున్న రిలే నిరాహారదీక్షలో మొన్న రేపల్లె పట్టణ రక్షకసంఘంవారు 32 మంది పాల్గొన్నారు. సంఘం ప్రెసిడెంటు శ్రీ కామరాజు గడ్డం నాంచారయ్య, శ్రీకలెక్టరీ పులిగడ్డ మువలయ్య అధ్యక్షతన నిరాహారదీక్ష కొనసాగింది.

రిలే నిరాహారదీక్షలలో రేపల్లె వ్యాయామశాలలు: స్వర్ణకాస్లు, నాయిబ్రాహ్మణులు, సుకవల్లి చేనేత సహకార సంఘం మొదలయినసంస్థల సభ్యులు ప్రతిదినం ఒక సంఘం తరపున పాల్గొంటున్నారు.

సమ్మెలో పాల్గొంటున్న రేపల్లె ఎన్. జి. ఓలు నాలుగవ తరగతి ఉద్యోగుల కొరకు రేపల్లె సమితి ప్రెసిడెంటు శ్రీ పెనేవీ రాజగోపాలరావు ఆధ్యర్యాన దాదాపు మూడు వందల బస్తాల ధాన్యాన్ని సేకరించి సభ్యులకు అందచేశారు.

ఈ సందర్భంగా జిల్లా సంఘం ఉపాధ్యక్షులు శ్రీఎం.నాగేంద్రం తాలూకాసంఘం అధ్యక్షులు శ్రీ రాజారావు ఆధ్వర్యాన సమావేశం జరిగాయి.

"ఉద్యమంలో మహిళలు హెచ్చుగా పాల్గొనాలి"

—శ్రీ బి. వి. సుబ్బారెడ్డి విజ్ఞాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఫిబ్రవరి 11—రాయలసీమ ప్రాంతంలో జరిగే ఆందోళనలో మహిళలు హెచ్చుగా పాల్గొని ప్రభుత్వం పూర్తిగా స్తంభించిపోయేటట్టు చూడాలని శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మహిళలకు విజ్ఞప్తి చేశారు.

తనతో చర్చలకు వచ్చిన మేరి జాన్సి మణి, సువార్తమ్మ, పి. వసుంధరాదేవి, ఎ. సుశీలతో మాట్లాడుతూ ఆందోళనను ఉత్సాహంగా మహిళలు కొనసాగించవలెనని. ఆందోళనను శాంతియుతంగా కొనసాగించవలెనని సూచించారు.

రైళ్ళ నిలిపివేత

కర్నూలులో ఆందోళన నానాటికి తీవ్ర రూపం ధరిస్తున్నది.

శ్రీ కె. నాగిరెడ్డి. పట్టణ కార్యాచరణ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ బి. రాజారెడ్డి. కాశీవిశ్వనాథం, కె. వి. చలపతిరావు, కె. తిరుపతిరావుల నాయకత్వంలో మహారు ఏడు వందలమంది ఆందోళనకారులు కర్నూలుజిల్లాలో గుడ్స్, ప్యాసింజర్ బళ్ళను ఆపివేయడానికి ఆలోచిస్తున్నారు.

సికింద్రాబాద్ - ద్రోణాచలం బండిని ఇటికల స్టేషన్ వద్ద ఆపివేశారు.

వెల్దుర్తివద్ద ద్రోణాచలం—సికింద్రాబాద్ ప్యాసింజర్‌ను ఆపివేశారు.

కర్నూలులో ప్రజాజీవితం పూర్తిగా స్తంభన

రాకపోకలకు పూర్తిగా అంతరాయం ఏర్పడడంతో ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు లేకపోయినాయి. దాదాపు ప్రజలు బయట ప్రాంతాలకువెళ్ళే అవకాశం లేకపోయింది.

రెండవ రోజు కూడా నిరాహార దీక్షలు

సామూహిక నిరాహార దీక్షలు నేటికి రెండవ రోజున కూడా కొనసాగినాయి. ఈ నిరాహార దీక్షలను పట్టణ కార్యాచరణ సంఘం నిర్వహించింది.

సుమారుగా వందమంది నిరాహారదీక్షలో పాల్గొన్నారు. వారిలో హెచ్చుమంది మహిళలు వున్నారు.

సమ్మె కొనసాగింపుకు లెక్చరర్ల సంఘం నిర్ణయం

ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం నిన్న ఇక్కడ సమావేశమై రాష్ట్రంలో ఆందోళన పరిస్థితిని సమీక్షించి ఫిబ్రవరి 18 వ తేదీవరకు సమ్మెను కొనసాగించడానికి నిశ్చయించింది.

ఈ సమావేశానికి కుమారి కోకా జానకి అధ్యక్షత వహించారు.

సమ్మెకొనసాగించడం అవసరమే అయితే కొనసాగించడానికి కూడా నిశ్చయించింది.

రైళ్ళ నిలిపివేతకు ఆందోళనకారుల యత్నం

రైళ్ళను విరవధికంగా నిలిపివేయడానికి నిన్న పట్టణంలో ఆందోళన కారులు ప్రయత్నించారు. అయితే పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి అనంతశయనరెడ్డి, అడిషనల్ సూపరింటెండెంట్ శ్రీ కిషూర్తి హటాహటిగా రైల్వేస్టేషన్‌కు వెళ్ళి ఆందోళనకారులను ఎంపించివేశారు.

రిలే నిరాహారదీక్షలు

సామూహిక రిలే నిరాహారదీక్షలు కొండారెడ్డి బురుజు తాలూకాలు, గ్రామాల స్థాయిలో జరగవలెనని ఆంధ్రరాష్ట్ర సాధన సమన్వయసంఘం కలాలలో అన్ని సంఘాలకు విజ్ఞప్తి చేసింది. అన్నిదోళ్ల శిబిరాలను వెలకొల్పారు.

కర్నూలులో శ్రీ ఎమ్. సి. సుదాకరి. శ్రీ రావన్న. శ్రీ జి. సత్యనారాయణ. శ్రీ లింగన్న. శ్రీ రాధాకృష్ణయ్య. శ్రీ రంగన్న. శ్రీ దొరయ్యరాజు. శ్రీ నారాయణ. శ్రీ రంగయ్య. శేషన్న. సరి సింహయ్య.

ఎస్. మరియమ్మ. అచ్చమ్మ. రత్నమ్మ. డి. వి. సుబ్బమ్మ. జయమ్మ. సరళాదేవి. ఎ. రత్నమ్మ. టి. మరియమ్మ. సువార్తమ్మ. ఆర్యోమేరి. విమలయమ్మ. లక్ష్మీదేవమ్మ. పరోజిని. క్రిస్తిన. వత్సావతి. ఏజయలక్ష్మి. వి రామలక్ష్మి. మాధవి. దినాయకాంతాబాయి. వసుంధర. సరస్వతి. జయలక్ష్మి.సుజాతాకుమారి నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

కోకా జానకి. జాస్మిన్. ఆర్. సువార్త. సుశీలా. పి. వసుంధరాదేవి. టి. వి. సుబ్బయమ్మ ఏర్పాట్లు చేశారు.

చేతంచర్లలో

చేతంచర్లలో విద్యార్థినులతోపాటు సుమారు వందమంది నిరాహారదీక్షలలో పాల్గొన్నారు.

రాజమండ్రిలో పెద్ద మౌన ప్రదర్శన

వివిధ జాతీయ నాయకుల వేషాలతో ఔత్సాహిక కళాకారుల ఊరేగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఫిబ్రవరి 11 — నిన్న ఇక్కడ ప్రధాన వీధులలో బ్రహ్మాండమైన మౌన ప్రదర్శన జరిగింది. రాజమండ్రికి చెందిన 20 మంది ఔత్సాహిక కళాకారులు శివాజి, లాలాలజపతిసింగ్, అల్లూరి స

'జై ఆంధ్రసేన'గా పెక్కు సంస్థల విలీనీకరణ

గుంటూరుజిల్లాలో కొత్త పరిణామం

గుంటూరు, ఫిబ్రవరి 10— గుంటూరులో వున్న వివిధ సేవలు, సంఘాలు సమావేశమై రాష్ట్రంలో ఉద్యమ తీరుతెన్నులను సమీక్షించి ఉద్యమం పటిష్టతతో సమర్థవంతంగా, ఐక్యంగా భావికార్యక్రమములను వివిధ రూపాలలో ఏకలక్ష్యమైన "ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర" సాధనకు కృషి చేయు పోరాటాన్ని నిర్వహించుటకు సమయమాసన్న మవనదని. ఆ సమావేశానికి హాజరైన వివిధ సంఘాలవారు. సేనలవారు భావించుకొని ఒకే "సేన"గా "జై ఆంధ్ర సేన"గా ఏర్పడుటకు ఏకగ్రీవంగా నిర్ణయించుకొనడమైనది.

దీనికి జాతీయవన్యమృగమైన 'పెద్దపులి'ని చిహ్నంగా నిర్ణయించడమైనది. ఈ సమావేశానికి తాత్కాలికంగా 17వ స్థలాల హాజరైనవి— 'ఆంధ్రసేవ' సభ్యులు కొందరు ఐక్యంగా ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర పోరాటం సాగించుట అవసరమని భావించి జై ఆంధ్ర సేనలో చేరారు.

ఆంధ్ర యువసేన, ఆంధ్ర సేన, ఆంధ్ర యువజనసేన, సమరసేన, ప్రజాసేన, లక్ష్మీపురం యువజనసంఘం, ఆంధ్ర సేవా సంఘం, ఆంధ్ర సేవరి యువజన సమాఖ్య, పండితపురం ఎగ్జిక్యూటివ్ కమిటీ పొట్టి శ్రీరాములు సేవా సమితి, లలిత వర్గీకరణ, ఎంగమెన్సు క్రిస్టియన్స అసోసియేషన్, ప్రంట్సు అసోసియేషన్స్ బోన్ కల్చరల్ అసోసియేషన్, సివిల్స్ డెమొక్రాటిక్ సపరేట్ ఆంధ్ర స్టేట్ యూనియన్, హరిజన అండ్ క్రిస్టియన్ అసోసియేషన్, లింగేరట్సు.

ఇంకా వివిధ పేరులతో ఒకే ఆశయానికి కృషిచేసే సంస్థల వారందరిని హృదయపూర్వకంగా "జై ఆంధ్రసేన"లో చేరవలసినదిగా ఆహ్వానిస్తూ ఐక్యతగా కృషి చేయవలసినదిగా ఒజ్జ ఏ చేస్తున్నామని కన్వీనర్ శ్రీ జి.ఆర్.కె మూర్తి తెలుపుతున్నారు.

ఆంధ్రసేన ఆఫీసుపై పోలీసు దాడి

సరస్ట నాయకుల ఖండన

గుంటూరు, ఫిబ్రవరి 10—గుంటూరుజిల్లా ఆంధ్రసేన నాయకులు శ్రీ సింగారావు, శ్రీ టి. సాంబశివరావు ఈ క్రింది ప్రకటన చేశారు:

ఈ రోజు ఉదయం గుంటూరు పట్టణంలోని అరండల్ పేట ఆంధ్రసేన కార్యాలయంపైకి పోలీసులు వచ్చి కార్యాలయాన్ని తనిఖీచేసి తదుపరి ఆఫీసులో వార్తపత్రికలు తదితరమైన ఏడుగురు ఆంధ్రసేన సభ్యులను అరెస్టు చేయుటకు గుంటూరుజిల్లా ఆంధ్రసేన తీవ్రంగా ఖండించుచున్నది. ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని. ఇందిరా గాంధి విరంకుశ విధానానికి చిన్న ఉదాహరణాన్ని ఆంధ్రసేన ప్రకటించుచున్నది. ఆఫీసులో కూర్చొని వార్తా పత్రికలు చదివే వారు వారే ప్రభుత్వానికి హానికలిగిస్తారనే భావనే రోడ్డపై గుడ్డిదాన్ని, దర్శనము అడుగుకునే పందిర్నింలో వాళ్ళ చేతులలోని ఊత కర్రలుకూడా ప్రభుత్వానికిహాని చేస్తాయని భావించి వారినికూడా అరెస్టు చేస్తారేమోనని సందేహం మాకు కలుగుచున్నది. అరెస్టు కాబడిన ఆంధ్రసేన సభ్యులు: శ్రీయుతులు సి. ఎ. ఎస్. నరసింహం, జి. కోటిరెడ్డి, అనంత్ రామమూర్తి, పి. వెంకటేశ్వరరావు, కె. శ్రీనివాస్, కె వెంకటేశ్వరరావు ఎం. వెంకటరావు.

గస్తీ రైలుకు ప్రమాదం నివారణ

విజయనగరం, నెల్లిమర్ల మధ్య

శ్రీకాకుళం, ఫిబ్రవరి 11— నెల్లిమర్ల-విజయనగరం మధ్య ఒక లెవెల్ క్రాసింగ్ సమీపంలో రైల్వే మార్గంపై గస్తీ తిరుగుతున్న పోలీసుప్టా మొన్న ఎనిమిదవ తేదీ రాత్రి ఆగుడు వ్యక్తులను చుట్టుముట్టి నలుగురిని పట్టుకున్నారు. వారిపేర్లు శ్రీయుతులు నతిరాజు, గుడుప్రసాద్- బులను వెంకటరావు, బోనం నాగేశ్వరరావు, పి. శేషగిరి, రావు వీరందరూ విజయనగరానికి చెందినవారే.

వారిపద్ద విజయాంధ్రసేన బ్యాడ్జిలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో నెల్లిమర్ల వైపు నుంచి విజయనగరం వెళ్ళే గస్తీ రైలుకు ఘోరప్రమాదం తప్పింది.

గుంటూరులో ఆంధ్ర పటాలం ఏర్పాటు

గుంటూరు, ఫిబ్రవరి 10— ప్రత్యేకాంధ్ర రాష్ట్రం సాధించాలన్న లక్ష్యశుద్ధితో గుంటూరులో నిన్న ఆంధ్ర పటాలం ఏర్పడింది.

శ్రీ పి. శేషగిరరావు అధ్యక్షులు. శ్రీ పి. వెంకటసుబ్బారావు, శ్రీ ఎం. అంజిరెడ్డి ఉపాధ్యక్షులు, శ్రీ డి. వి. రామారావు, కుమారి. పి. విజయ కార్యదర్శులు. శ్రీనివాస్, శివశంకరరావు, టి ప్రకాశరావు సహాయ కార్యదర్శులు, శ్రీ కె శ్రీనివాసరావు కోశాధికారి. సభ్యులు శ్రీయుతులు టి. గోపాలరావు, సి.హెచ్. ఓంప్రకాష్, ఎం. సుబ్బారావు, వ్యవహరిస్తారు.

పామర్రులో సామూహిక నిరాహార దీక్షలు నిర్వహణ

పెక్కు సంస్థలవారిచే

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పామర్రు, ఫిబ్రవరి 10— కృష్ణా జిల్లా పామర్రు గ్రామంలో ఈరోజున సామూహిక నిరాహారదీక్షలు పెద్ద ఎత్తున నిర్వహించబడ్డాయి. గ్రామ సర్పంచ్, పట్టణ కాంగ్రెస్ కార్యకరణ సంఘం ప్రెసిడెంటు అయిన శ్రీ నలజాల వెంకటేశ్వరరావుతోసహా పెక్కుమంది కార్యకర్తలు, కాంగ్రెసు కార్యకరణ సంఘం అనుబేనరుక్రింద నిరాహారదీక్ష జరిపారు.

పామర్రు ఫిర్కా యు.జి.ఓ.ల సంఘం ఆధ్వర్యాన (అల్ ఎంప్లాయీస్) ఫిర్కా ఎస్. జి. ఓ. లు ప్రత్యేక శిబిరం క్రింద నిరాహారదీక్షలు జరిపారు. ఇందులో 120 మంది దాకా పాల్గొన్నట్టు చెప్పారు.

పామర్రు, నపమర్రు, అడ్డాడ, జమీగోల్వేపల్లి, పుడుతూరు, జమీదగ్గుమిల్లికి చెందిన ఉపాధ్యాయులు, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వేమూరి రామకృష్ణయ్య అధ్యక్షతన సామూహిక నిరాహారదీక్షలు జయప్రదంగా నిర్వహించబడినట్టు కన్వీనర్ శ్రీ నూతక్కి పుడు నూతనరావు తెలియజేశారు.

పెడపనల్లు మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి సూరపునేని సత్యవతి, భట్లపెనుమర్రు మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి చెలంపాటి పద్మావతి నాయకత్వాన మహిళలు పెద్ద ఎత్తున స్ట్రాక్టరు, యితర వాహనాల మీద పామర్రు వచ్చి రోడ్డుపై బైఠాయించు చేసి రోడ్డును పూర్తిగా ఆక్రమించారు. దానవలు, మంచిపిన్ని పైతం వారే స్వయంగా తెచ్చుకున్నారు. గ్రామయువకులు కొంతమంది రోడుపై ప్రత్యేకంగా బైఠాయించు జరిపారు. పొరుగు గ్రామాలవారు కూడా చేరవరికి కొంత కోలాహలం, వందడి ఏర్పరిచింది. శాంతంగా సామూహిక నిరాహార దీక్షలు జరిగాయి. ఎవరికి వారే ఉద్యమంలో భాగస్వాములయ్యారు. సమీకరించే వ్యక్తులు లేకుండానే చేరిపోయారు.

చిన్న రాష్ట్రాల నిర్మాణంతో పరిపాలన వికేంద్రీకరణ

ఆంధ్ర ప్రాంతం సోషలిస్టు పార్టీ కార్యకర్తల సమావేశం తీర్మానం

విజయవాడ, ఫిబ్రవరి 10—చిన్నరాష్ట్రాల నిర్మాణంద్వారా పరిపాలనా వికేంద్రీకరణను ప్రజాతంత్ర పరిపాలనను సుకరం చేయవలసిన అవసరం దృష్ట్యా ఒక ప్రత్యేక విచారణ సంఘాన్ని నియమించి ఉత్తర ప్రదేశ్‌తోసహా వివిధ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సమస్యలపై నిర్ణయం చేయవలసిందిగా సోషలిస్టు పార్టీ జాతీయ కమిటీని ఆంధ్ర ప్రాంతం శాఖ కార్యకర్తల సమావేశం కోరడమైనది.

ఆంధ్రప్రాంత సోషలిస్టుపార్టీ కార్యకర్తల సమావేశం విజయవాడ కృష్ణాజిల్లా కార్యాలయంలో శ్రీ రావెల సోమయ్య అధ్యక్షతన జరిగినది. ఈ దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా అంగీకరించాడు.

ప్రత్యేక రాష్ట్రం ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరులకు జోహార్లర్పిస్తూ వారి కుటుంబాలకు తమ హృదయపూర్వక సానుభూతి తెలియచేస్తూ వారి కుటుంబాలకు సర్వవిధాలా సహాయం ఇవ్వడమే కాకుండా పోలీసు కాల్పులపై బహిరంగ విచారణ జరపవలసిందిగా ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. ఈ సందర్భంలో మరణించిన విద్యుల్లోలు స్విచ్‌మాన్ కుటుంబానికి తమ ప్రత్యేక సానుభూతి తెలిపారు.

రాష్ట్ర విభజనకొరకు సాగుతున్న ఈ ఉద్యమంలో పైతాళికులవలె నిలచి, వీరోచితంగా పోరాడి సి.ఆర్.పి. దౌర్జన్యాలను లెక్కచెయ్యకుండా ముందడుగు వేస్తున్న ఆంధ్ర విద్యార్థి యువజనులు, ఎస్. జి. ఓ. లు పోలీసులను ఏ మాత్రం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం నడుపుతున్న ఆంధ్ర మహిళాలోకాన్ని ఈ సమావేశం అభినందించింది.

ప్రస్తుతం సాగుతున్న ఈ రాష్ట్ర విభజన ఉద్యమంలో సోషలిస్టుపార్టీ సభ్యులు కాయకష్టం కృషి చేస్తూనే ఉన్నారు. ఉద్యమాన్ని మరింత తీవ్రతరంచేసే నిమిత్తం పార్టీ కార్యకర్తలు ఆంధ్ర ప్రజా పరిషత్‌ద్వారా కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేకాంధ్రోద్యమాన్ని అవకాశంగా తీసుకొని జీవితావసర వస్తువుల ధరలను పెంచి దోపిడీచేసే వ్యక్తులు చేసే వారిని ఉద్యమద్రోహులుగా పరిగణించాలని ఈ సమావేశం ప్రజానీకాన్ని కోరుతున్నది. ధరలను అదుపులో వుంచడానికై వివిధ గ్రామాలలో ఉన్న కార్యాచరణ సంఘాలు పూనుకోవాలని ఈ సమావేశం కోరుతున్నది.

ఉద్యమాన్ని తీవ్రతరం చేయుటకు తగు మార్గం నిర్ణయించడానికి పార్టీ కార్యకర్తలను సమీకరించుట మొదలగు కార్యక్రమం నిర్ణయించడానికి శ్రీ టి. బాలకోటేశ్వరరావు కన్వీనరుగా దిగువ సభ్యులతో కార్యాచరణ సమితి ఏర్పడినది.

సభ్యుల పేర్లు: శ్రీయుతులు తూమాటి బాలకోటేశ్వరరావు, కన్వీనర్; రావెల సోమయ్య కె. జనార్దనరావు. యం. రామచంద్రరావు తుమ్మల చౌదరి. ఆర్. రాజగోపాలరెడ్డి. పల్లపోలు సాంబయ్య. తమ్మా శివారెడ్డి. తుమ్మూరు శివరామకృష్ణగార్లతో ఒక కార్యాచరణ సమితి ఏర్పడినది.

'ప్రతినిధివర్గాన్ని కలుసుకోననలేదు'

కృష్ణాజిల్లా కలెక్టర్ వివరణ

విజయవాడ, ఫిబ్రవరి 10— సైనిక వాహనం ఒకటి డాక్టర్ ఎం. డి రామారావును ఢీకొన్న సంఘటనపై విచారణ జరపడానికి సైనికాధికారులు ఇంతకు ముందే న్యాయస్థానాన్ని ఏర్పాటు చేసినట్టు కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ వేటుగోపాల్ వేడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఏడుగురు సభ్యులు గల ప్రతినిధివర్గాన్ని కలుసుకోడానికి కలెక్టరు, ఎస్. పి. బిరాకరించారని నేటి సాయంత్రం కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను ప్రస్తావించి ఆ వార్త సరియైనది కాదని కలెక్టరు, ఎస్. పి. తెలియజేశారు. ప్రతినిధివర్గంలోని ఏడుగురినీ ఆదుకొనుటకు కలుసుకొంటామని పోలీసు అధికారుల ద్వారా తెలియజేయడం జరిగింది. ఆ ఏడవ వ్యక్తిని కలుసుకోడానికి వీలుకాలేదనేందుకు ప్రత్యేక కారణం ఉందని వారు తెలియజేశారు. ఏడుగురిని కలుసుకోవాలని పట్టుబట్టడం వల్ల ఆ ప్రతినిధివర్గం తమను కలుసుకోలేనని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

ముగ్గురు ప్రముఖుల నిరసన

విజయవాడ, ఫిబ్రవరి 10— డాక్టర్ టి. సరోజినీ రామారావు, టి. కృష్ణకుమారి. శ్రీమతి వి. కోటేశ్వరమ్మ సంయుక్తంగా ఈ క్రింది ప్రకటన చేశారు.

"రెండు వందలమంది మహిళల తరపున మేము బందరు రోడ్డుపై సామూహిక నిరసనదీక్ష సందర్భంలో నేడు సైనికులు చేసిన అత్యాచారాలను గురించి కలెక్టర్‌కు తెలియజేసి, వారి అత్యాచారాలకు గురైనవారిగింది. సైనికులు తన కంట్రోలులో లేరని. అయినా. ఈ విషయాన్ని వ్రాసి. పర్యాదురూపములో ఇవ్వవలసిందని అయన చెప్పారు. అప్పుడు చర్య తీసుకోగలనన్నారు. అదే విధంగా. పర్యాదు తయారు చేసి, అయనకు సమర్పించడానికి మేము సర్వశక్తులా కృషిజేశాము.

అయనకు పిటిషన్ సమర్పించడానికి సాయంత్రం 5 నుంచి ఏడు గంటల వరకు అయన క్రింది ఉద్యోగులుచెప్పినట్టు పోలీసు కంట్రోలు రూమ్‌కు, కలెక్టర్ గెస్టుహౌస్‌కు, ఎస్.పి. క్వార్టర్సుకు, ఇతర ప్రాంతాలకు తిరగడం జరిగింది. కాని, కలెక్టరు అక్కడలేనన్న సమాదానం మేము పట్టిన ప్రతిచోటా చెప్పటం జరిగింది. మరికొన్ని ప్రాంతాలను కూడా మాకు సూచించడం జరిగింది. ఆ పిటిషన్ తీసుకోకుండా వుండేందుకు కలెక్టరు ఉద్దేశపూర్వకంగా చేసినట్టు మేము నమ్మక తప్పలేదు. కలెక్టర్ వెళ్ళిరని మేము గట్టిగా అండిస్తున్నాం. జిల్లా బాధ్యుడుగా కలెక్టర్ తమ ఇబ్బందులను తెలుపుకోటానికి ప్రజలకు అందుబాటులో వుండాలని. అయన ఎక్కడ ఉండేది అయన క్రింది ఉద్యోగులు ప్రజలకు చెప్పేటట్టు చూడాల్సి ఉన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాము"

స్వప్రయోజనాలు సాధించడానికి ఉపయోగించుకొంటున్నట్టు భావించబడుతున్నది. ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే అవాంఛనీయ సంఘటనలు జరిగే ప్రమాదం ముంచుకొచ్చే సూచనలు కనపడుతున్నాయి.

పెదనిండ్రకొలనులో బహిరంగ సభ

పెదనిండ్రకొలనులో జరిగిన బహిరంగ సభకు శ్రీమతి నడింపల్లి సూర్యకాంతమ్మ అధ్యక్షతవహించారు.

పలుచోట్ల నిరాహారదీక్షలు

శ్రీ కాకాని పీపుల్స్ మహిళా విభాగం విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 10— విజయవాడలో లబ్బీపేట చెన్నుపాటి సర్కిల్ స్టేషన్ వద్ద ఈ రోజున సామూహిక నిరాహార దీక్షలో పాల్గొనిన మహిళా శిబిరంను అమానుషంగా మిలిటరీ వ్యాన్ సుమారు 12.30 గంటలకు ధ్వంసం చేసి పోయినది. వారు తుపాకులతో మహిళలను బెదరించి అవ్యక్త వున్న వస్తువులను చెదరగొట్టి దౌర్జన్యానికి పూనుకొన్నారు. మా మహిళా విభాగం అందరును కలెక్టరు వద్దకు వెళ్ళాము. కాని మాకు ఎటువంటి న్యాయం చేయూరలేదు. పత్రికాధిపులుగా కలెక్టరుగారికి తెలియజేస్తున్నామని. కాకాని పీపుల్స్ మహిళా విభాగం తరపున కుమారి ఎస్. శకనదుర్గ, శ్రీమతి ఎం. సావిత్రి ప్రకటించారు.

తిరువూరులో

తిరువూరు, ఫిబ్రవరి 10—ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనకై తిరువూరు పట్టణంలో శ్రీ కాకాని బ్రిగేడ్ ఆధ్వర్యమున ఈరోజు నిర్వహించిన సామూహిక నిరాహారదీక్షలో పట్టణం లోని వివిధ సంఘాలు పాల్గొన్నవి.

శ్రీ కాకాని బ్రిగేడ్. పట్టణ యువజన కాంగ్రెసు, వంటాయతి సమితి ఉద్యోగులు, జిల్లా టీచర్సు గిల్డు. జాతీయ ఉపాధ్యాయ సంఘం, వైద్యశాఖ్యోగులు. మున్సిప్ కౌన్సిల్సు. ఎల్. ఎమ్. పి. ఉద్యోగులు. ఆంధ్ర ఆర్. టి. సి. నేచనల్ వర్కర్సు యూనియన్. ప్రభుత్వ నాల్గవ తరగతిఉద్యోగులు, పట్టణ కిరణా మర్చంట్స్ అసోసియేషన్స్ అనేకమంది పుర ప్రజలు దీక్షలో పాల్గొని ప్రత్యేకాంధ్ర పోరాటంలో అమరులు బానిన మృతవీరులకు జోహార్లు అర్పించారు.

సత్తెనపల్లిలో ఉద్రిక్త పరిస్థితి

30 మంది మహిళల అరెస్టు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 10—రాష్ట్ర కేంద్ర కార్యాచరణ సమితి ఆదేశాన్ను సరించి, తాలూకా వంయుక్త కార్యాచరణ సమితి శిబిరంలో సుమారు 200 మంది స్త్రీలు, 300 మంది పురుషులు సామూహిక నిరాహార దీక్ష ప్రారంభించారు.

శ్రీ కందిమళ్ళ వీరరాఘవయ్య, దార్ల రవీంద్రనాథ్ ఆధ్వర్యాన కాకాని బ్రిగేడ్ వారు, ఆర్. టి. సి. బస్సులో విశేటింగు చేసిన సందర్భంగా 30 మంది కార్యకర్తలను అరెస్టు చేశారు.

ప్రశాంతంగా సామూహిక నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డాక్టర్ రాము, డాక్టర్ రామి వెంకట్రావు గారలను అరెస్టు చేయడంతో పట్టణంలో పోలీసు స్టేషన్ ఎదుట గొప్ప నిరసన ప్రదర్శనం జరిగింది.

'జై ఆంధ్ర మహిళావిభాగం' అధ్యక్షురాలు శ్రీమతి కె. ఉమాదేవిని. మరి 30 మంది స్త్రీలను పోలీసులు అరెస్టుజేశారు.

శ్రీయుతులు వి. సుబ్బారావు, పెద్దన్న చౌదరి, బసవయ్య, వి. రాధాకృష్ణమూర్తి, మోహన్‌రావు, అక్కిరెడ్డి గారలు దణాదాగా ఎర్రపాడి అరెస్టు అయ్యారు. తాలూకా ఎస్. జి. ఓ. సంఘ అధ్యక్షులు శ్రీ ఎం. రాధాకృష్ణమూర్తి, ఎం. అప్పయ్య, కె. గురునాథం గారలను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

ఏ. ఆర్. పి. దళం విశ్వలవిడిగా పట్టణంలో స్వైరవిహారం చేసింది. పౌరులను భీతావహం చేశారు. ఇంకా పట్టణంలో ఏ.ఆర్.పి. గస్తీ తిరుగుతున్నారు.

తాడిగడప

విజయవాడ, ఫిబ్రవరి 10— ఇక్కడకు పమీపాన వున్న అడిగడపలో నేటి తెల్లవారేవ్వటికల్లా బాలబాలికలు, యువతీ యువకులు వందలాదిమంది వంటాయతీ సర్పంచ్ శ్రీ మేడసాని వీరారామయ్య నాయకత్వాన ఉత్సాహోద్రేకంతో సామూహిక నిరాహార దీక్షకు కదలి వచ్చి ఐందరూర్డుమీద నిర్మించిన శిబిరంలో పరిపేష్టితులయారు.

శిబిరంలో మొత్తం సుమారు మూడు వందలమంది నిరాహారదీక్షను కొనసాగించారు. వీరిలో అత్యధిక సంఖ్యాకులు మహిళలే.

విజయవాడ పాతబస్టీలో నిరసనదీక్షలు

బాబూరాజేంద్రప్రసాద్ రోడ్డులో జహీర్ హోటల్ సెంటర్‌లో యంగ్ మెన్స్ అసోసియేషన్. భగవత్‌సింగ్ సేవాసంఘం. భగత్‌సింగ్ సేవాదళం, పి. జి. అసోసియేషన్. యంగ్‌టర్క్స్ అసోసియేషన్, మహిళాసంఘం ఆధ్వర్యాన నేడు సుమారు వందమంది సామూహిక నిరాహారదీక్షలు కొనసాగించారు.

శ్రీమతి ఎం. భ్రమరాంబ, శ్రీమతి కోకా రత్నమాలారావు కూడా ఈ నిరసనదీక్షలో పాల్గొన్నారు.

పెనమలూరులో

10వ తేదీన పెనమలూరు గ్రామమందలి కాకాని బ్రిగేడ్ వారి ఆధ్వర్యంలో కేంద్ర సంయుక్త కార్యాచరణ సమితివారి పిలుపుపై పెనమలూరు సెంటరునందు బ్రహ్మాండమైన సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించారు. ఇంతకు పూర్వం పెనమలూరులో జరుగని విధముగా అన్ని వర్గాలకు చెందినవారు పాల్గొన్నారు.

ఉదయం 6.30 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు సుమారు 800 మంది సామూహికనిరాహారదీక్షలు జరిపారు. "వీర కాకాని జోహార్" ప్రత్యేకాంధ్ర కావాలి" అను పెక్కు నినాదాలు చేశారు.

ప్రత్యేక ఆంధ్రకు అంగీకరించకపోతే...

25 నుంచి పరిశ్రమల కార్మికుల సమ్మె: ఐ.ఎన్.టి.యు.సి. కర్నూలుసమావేశం నిర్ణయం

కర్నూలు, ఫిబ్రవరి 10— ఆంధ్రప్రాంతంలోని పరిశ్రమలలో పనిచేసే కార్మికులు ఈనెల 25 వ తేదీనుంచి ప్రత్యేక ఆంధ్రోద్యమంలో పాల్గొనడానికి నిన్న ఇక్కడ జరిగిన ఐ.ఎన్.టి.యు.సి ఆంధ్రప్రాంతం శాఖ సమావేశంలో నిశ్చయించారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలన్న ఆంధ్రప్రజల కోర్కెను కేంద్ర ప్రభుత్వం 25 వ తేదీనాటికి అంగీకరించకపోతే ఆ రోజునుంచి తాము ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమంలో, ఆంధ్రప్రాంతంలోని పరిశ్రమలలోని కార్మికులు ప్రత్యేక రాష్ట్రోద్యమంలో పాల్గొంటారని పేర్కొంటూ సమావేశంలో ఒక తీర్మానం చేశారు.

సమావేశానికి ఐ. ఎన్. టి. యు. సి. ఆంధ్ర ప్రాంతం కన్వీనర్ శ్రీ జి. రామిరెడ్డి అధ్యక్షత వహించారు.

సమావేశంలో తొలుత శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, సి. రాజగోపాలాచారి కార్మిక నాయకులు ఎస్. ఆర్. దాసవారా వుంమృతికి సంతాపం ప్రకటిస్తూ సానుభూతి తీర్మానం చేశారు.

సమావేశంలో శ్రీ జి. రామిరెడ్డి ప్రసంగిస్తూ ఇప్పుడు ఆంధ్ర ప్రాంతంలో కొనసాగుతున్న ప్రత్యేక రాష్ట్రోద్యమంలో పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులు మినహా మిగతా అన్ని రంగాలకు చెందిన ప్రజలు పాల్గొంటున్నారని ప్రత్యేక రాష్ట్రంకోసం ఆంధ్ర ప్రజలు సాగిస్తున్న ఆందోళనను పరిశ్రమలలోపని చేస్తున్న కార్మికులుకూడా పాల్గొనవలసిన పరిస్థితిఏర్పడిందని అన్నారు.

ఈ నెల 25వ తేదీలోగా కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు అంగీకరించి ఒక ప్రకటన చేయకపోతే 25వ తేదీ నుంచి పరిశ్రమలు కూడా ప్రారంభిస్తారని శ్రీ రామిరెడ్డి ప్రకటించారు.

ప్రత్యేకరాష్ట్రం ఏర్పాటుకు అంగీకరించి ప్రభుత్వం త్వరలో ఒక ప్రకటన చేయకపోతే ఆంధ్రప్రాంతంలోని పరిశ్రమలలో పనిచేసే కార్మికులు సమ్మె ప్రారంభిస్తారని దానివల్ల ప్రాంతంలోని పరిశ్రమలు మూతపడే ప్రమాదం ఏర్పడుతుందని శ్రీ రామిరెడ్డి ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ పరిస్థితి ఏర్పడకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు.

అంతకుముందు శ్రీ టి. ఎస్. కృష్ణమూర్తి సభికులకు స్వాగతం చెప్పి హైదరాబాద్ నగరం చుట్టూ ప్రక్కల భారీ పరిశ్రమలను ప్రారంభించారని, ఆంధ్ర ప్రాంతంలో ఎక్కడా ఎలాంటి భారీ పరిశ్రమను ఏర్పాటు చేయలేదని అన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంలో పెక్కు పరిశ్రమలు ఏర్పాటు కావడానికి ఎన్నో అవకాశాలు వున్నాయని అన్నారు.

బహిరంగసభ

కొండారెడ్డి బురుజువద్ద జరగిన బహిరంగ సభలో కాసనసభ్యుడు శ్రీ ఎస్. శ్రీనివాసులు రెడ్డి ప్రసంగిస్తూ దేశరక్షణ కోసం ఉపయోగించే సైనిక దళాలను ఆంధ్ర ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు వినియోగించడం జరుగుచున్నదని. ఇదినక్రమమైన ప్రజాస్వామ్యమనుగడకు శుభసూచకం కాదని అన్నారు. ఆంధ్రప్రాంతంలో ఇప్పుడు కొనసాగుతున్న ప్రత్యేక రాష్ట్రోద్యమం విప్లవానికి దారితీయకుండాఆగ్రహ సదాలని ప్రభుత్వానికి ఆయన హెచ్చరిక చేశారు.

శ్రీ కె. మాదన్న సభకు అధ్యక్షత వహించారు.

ఈ ప్రజాపక్షోద్యమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని వారు దీనిని సుదీర్ఘ పోరాటంగా కొనసాగించాలన్న ఉద్దేశంలో వున్నారని శ్రీ శ్రీనివాసులురెడ్డి స్పష్టం చేశారు.

ప్రత్యేక . ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు సంబంధించిన ప్రకటన వెంటనే రాకపోతే దక్షిణాదిన వున్న అన్ని రాష్ట్రాలు కేంద్రాన్ని వ్యతిరేకించే పరిస్థితి ఏర్పడడమే కాక అవి కేంద్రం నుంచి విడిపోయే ప్రమాదం ముంచుకొని వస్తుందని కేంద్ర ప్రభుత్వానికి శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి హెచ్చరిక చేశారు.

శ్రీ బెజవాడ పాపిరెడ్డి (ఎం. పి.) శ్రీయుతులు బొజ్జా వెంకటరెడ్డి (ఎం. ఎల్. ఎ.) బి. రాజారెడ్డి (ఎస్. జి ఓ.ల సంఘ ఉపాధ్యక్షులు) శ్రీలు. ఆర్. బుద్ధకవి (అడ్వకేట్) ప్రసంగించారు.

శ్రీ దబ్బు జి. సత్యనారాయణ ఆంధ్రోద్యమానికి సంబంధించిన పద్యాలను పఠించారు.

శ్రీ కె. వి. పశుపతిరావు వందన సమర్పణ చేశారు.

కర్నూలు - ఆసుపత్రి నర్సుల సమ్మె

కర్నూలు జనరల్ ఆసుపత్రిలో సుమారు 225 మంది నర్సింగ్ ఉద్యోగులు నేడు సమ్మె ప్రారంభించారు. నర్సింగ్ ఉద్యోగుల సమ్మెవల్ల ఆసుపత్రి మూతపడే పరిస్థితి ఏర్పడింది.

విహారాలం వల్ల పదమూడేళ్ళ బాలిక మరణించినట్టు, ఒకే కుటుంబానికిచెందిన మరి ముగ్గురు పద్యాలు కూడా ఆసుపత్రిలో చికిత్సపొందినట్టు మచిలీపురం వార్త.

హింసా చర్యల అణచివేతకు పటిష్ఠమైన చర్యలు

పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, ఫిబ్రవరి 11— ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను వాహనాలతోసహా కాపాడడానికి గట్టి చర్యలు గైకొనవలసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లకు, జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీచేసింది. సప్తాహాలను విరోధించడానికి బలప్రయోగం చేయవలసినదని వారికి ఆదేశాలు జారీచేయడం జరిగింది.

జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించడానికి, హింసాచర్యలను విరోధించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్టు కలెక్టర్ శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ వెల్లడించారు.

చెక్‌పోస్టులవద్ద సాయుధ కాపలా

పశ్చిమ గోదావరిజిల్లాలో అన్ని చెక్‌పోస్టులవద్ద సాయుధ పోలీసు కావలాను ఏర్పాటుచేసినట్టు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఇంతవరకు చెక్‌పోస్టులను రెవిన్యూ సిబ్బంది నిర్వహిస్తున్నారని, వారు సమ్మెలో పాల్గొంటున్నందున పెద్ద ఎత్తున ఆహార ధాన్యాలు దొంగ రవాణా అవుతున్నాయని, అందువల్ల దీనిని నిరోధించడానికి చెక్‌పోస్టులవద్ద సాయుధ పోలీసు సిబ్బందిని ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు.

నీరు, విద్యుచ్ఛక్తి కొరత

పశ్చిమ గోదావరి జిల్లాలో నీటి ఎద్దడి, విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడ్డాయి. ప్రతి పవర్ స్టేషన్‌కు 20 మెగావాట్ల విద్యుచ్ఛక్తి కావలసి వుండగా కేవలం ఒక మెగావాట్ విద్యుచ్ఛక్తినే కేటాయించడం జరిగింది.

ఇందువల్ల విద్యుచ్ఛక్తితో నడిచే పంపు సెట్లు అన్నీ ఆగిపోయాయి. కేవలం దీపాలకు కావలసిన విద్యుచ్ఛక్తి రాత్రిళ్లు సరఫరా చేస్తున్నారు.

తంతి, తపాలా సిబ్బందికి గృహవసతి

అయిదవ ప్రణాళికలో 120 కోట్లు ఖర్చు చేయడానికి సంకల్పం

మదురై, ఫిబ్రవరి 11—అయిదవ పంచవర్ష ప్రణాళిక కాలంలో దేశంలోని తంతి, తపాలా ఉద్యోగులకు దాదాపు 120 కోట్ల వ్యయంతో 60,000 క్వార్టర్లను నిర్మించడానికి ప్రభుత్వం సంకల్పించినట్టు మొన్న ఇక్కడ కమ్యూనికేషన్స్ శాఖ ఉపమంత్రి శ్రీ జగన్నాథ్ జహీరియా ప్రకటించారు.

ఇందు నిమిత్తం ఒక్కో భూమి నేకర రణశాక సుమారు 25 కోట్లు ఖర్చుకాగలదని అంచనా వేస్తున్నట్టు ఆయన తెలియజేశారు.

తంతి, తపాలా సిబ్బందికోసం ఇంత పెద్ద

తెలంగాణావారితో కలిసి ఆంధ్రుల నిరశనదీక్ష

జంటనగరాల కార్యక్రమంలో విశేషం

విజయవాడ ఉపాధ్యాయుల సమావేశం

విజయవాడ, ఫిబ్రవరి 11— మొన్న పట్టణ ఉపాధ్యాయ సంఘాల కార్యవరణ సమితి ఆంధ్ర లయోలా కాలేజీ అధ్యాపకులు శ్రీ టి. వి. కాత్రి అధ్యక్షతన సమావేశమైనది.

శ్రీయుతులు వి.వి. కృష్ణారావు, యార్లగడ్డ రాజగోపాలరావు, మాడ్పు బాలకృష్ణమ్మ, టి.సి. బుచ్చయ్య, టి.సుబ్బారావు, ఎం. గోపాలకృష్ణమూర్తి, అట్లూరి పురుషోత్తం ప్రభృతులు ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం పూర్వాపరాలను తప్పుచేశారు.

ఒలింపిక్ అసోసియేషన్

విజయవాడ, ఫిబ్రవరి 11— ఆంధ్ర ఒలింపిక్ అసోసియేషన్ కార్యనిర్వాహక వర్గం అత్యవసర సమావేశం మొన్న ఇక్కడ జరిగినది.

ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొనివున్న పరిస్థితులను నీడ సమీక్షించి, ప్రత్యేక రాష్ట్రంలో మాత్రమే ఆంధ్ర ప్రాంతంలో వ్యాయామ, క్రీడారంగాలలో సరయిన అభివృద్ధి సాధ్యమవుతుందని, సత్వరమే ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటుచేయవలసిన కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఆంధ్ర ప్రాంతంలోని వ్యాయామ, క్రీడా సంఘాలేవి ఆంధ్రప్రదేశ్ సంఘంగా బలపడి అవుతున్న హైదరాబాద్ సంఘంతో ఎటి సంబంధాలను పెట్టుకొనరాదని కూడా నీడు తీర్మానించారు.

వర్తకుల వితరణ

విజయవాడ, ఫిబ్రవరి 11— ఆంధ్రస్టేట్ గన్నీ (పేపర్స్) అసోసియేషన్ వారు ఇటీవల శ్రీ బయ్యా నీమయ్య అధ్యక్షతన సమావేశమై రాష్ట్ర విభజనోద్యమానికి తమ పూర్తి మద్దతును ప్రకటిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

పోలీసు కాల్పులలో మరణించినవారికి తమ జోహార్లు అర్పిస్తూ, కాల్పులలో గాయపడినవారికి వైద్య సదుపాయం కమిటీ తమ అసోసియేషన్ తరపున ఓజయవాడలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారికి 500 రూపాయలను విరాళంగా ఇవ్వవలెనని వీరు నిర్ణయించారు.

యూత్ ఫోరం

విజయవాడ, ఫిబ్రవరి 11— ఆంధ్ర స్వతంత్ర యూత్ ఫోరం కార్యవర్గం కార్యకర్తల సమావేశం శ్రీ వల్లగుళ్ళ నరసింహారావు అధ్యక్షతన మొన్న ఇక్కడ జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ పిన్నమనేని భూపతిరాయుడు నివేదికను సమర్పించారు.

"ఆంధ్రరాష్ట్ర సాధనకు యువకులు కేంద్రంతో సుదీర్ఘ పోరాటానికి సమాయత్తం కావాలి. ప్రత్యేక రాష్ట్రంలో మాత్రమే తమ శ్రేయస్సు ఇమిడివుందని వీరు గ్రహించాలి. నేటి ఈ ఉద్యమం అన్ని తరగతులకు చెందిన ప్రజలను తీవ్రంగా ప్రభావితం కావించింది. ఈ ప్రజా చైతన్యాన్ని కొనసాగించి నిలిపివుంచవలసిన గురుతర బాధ్యత నేటి యువతరంపై వుంది. ప్రజాస్వామిక వ్యవస్థ సమర్థవంతంగా పటిష్టంగా కొనసాగించడానికి ప్రజలను సిద్ధపరచేందుకు వుంటవలసిన కర్తవ్యం ప్రధానంగా యువకులపై వుంది." అని వీరొక తీర్మానంలో పేర్కొన్నారు.

ఇంతవరకు హైదరాబాద్‌లో వుండున్న ప్రతినిధులను ఉద్యమంలో చేరమని విరివిగా వేడుకొనారాదని ఆంధ్ర నాయకులకు వీరు విజ్ఞప్తి చేస్తూ, నిర్ణీత గడువులోపుగా వారు ఆంధ్రోద్యమంలో ప్రవేశించకపోతే వారిని ఆంధ్ర ద్రోహులుగా ప్రకటించవలెనని కోరారు.

కుయుక్తులతో కాంతారణం చేయక కేంద్రం వెంటనే రాష్ట్రాన్ని విభజించవలెనని, చివరిఘట్టంలో ఆంధ్ర ప్రజలు ఆమరణ దీక్షతో, ఐక్యతతో పోరాటాన్ని కొనసాగించవలెనని ఆంధ్ర స్వతంత్ర యూత్ ఫోరం విజ్ఞప్తి చేసింది.

శ్రీ సాంబశివరావు అరెస్టుకు నిరసనలు

విజయవాడ, ఫిబ్రవరి 11— టూబరిండ్ మర్చంట్స్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీ కొర్రపోలు సాంబశివరావు వేరొక ప్రకటన చేస్తూ వర్తక ప్రముఖులు, ఆంధ్ర ప్రజావాహిని అధ్యక్షులు శ్రీ తల్లం సాంబశివరావును ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమంలో పాల్గొంటున్నందుకు అరెస్టుచేసినందుకు తమ తీవ్రమైనవిరసనను తెలిపారు.

విజయవాడ ఎలక్ట్రికల్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ జె.వి.ఎస్.కె దాసురావు వేరొక ప్రకటనచేస్తూ, ఆంధ్ర ప్రజావాహిని అధ్యక్షులు శ్రీ తల్లం సాంబశివరావును అరెస్టు చేసినందుకు తమ తీవ్రమైనవిరసనను తెలిపారు.

క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ వెల్లంకొండ వెంకటేశ్వర్లు, శ్రీ తల్లం సాంబశివరావును అరెస్టు చేసినందుకు తమ నిరసనను వ్యక్తం చేశారు.

విజయవాడ బ్రాస్, హార్డ్‌వేర్ మర్చంట్ అసోసియేషన్ వారు వేరొక ప్రకటనచేస్తూ, వర్తక ప్రముఖులు, ఆంధ్ర ప్రజావాహిని ప్రెసిడెంటు శ్రీ తల్లం సాంబశివరావును ఆంధ్రరాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్నందున అరెస్టుచేయడంవల్ల తమ నిరసనను ప్రకటించారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 11— ప్రత్యేక తెలంగాణా కాంగ్రెసుపోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల కార్యక్రమంలో మొన్న పెక్కుమంది ఆంధ్ర ఎన్.జి.ఓలు, విద్యార్థులు పాల్గొనడం ఒక విశేషం.

పోరం అధ్యక్షులు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి మూడు రోజులక్రితం ఈ రిలే నిరాహారదీక్షల ఉద్యమాన్ని ప్రారంభించారు.

జంట నగరాలలో ఏర్పరచిన సుమారు 50 శిబిరాలలో 500 మంది పురుషులు, స్త్రీలు రిలే నిరాహార దీక్షలలో పాల్గొన్నట్టు పోరం ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

హెవీ ఎలక్ట్రికల్స్ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షల శిబిరానికి డాక్టర్ చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

తెలంగాణా ప్రజా సమితి ఆధ్వర్యంలో మూడీ కౌన్సిలర్ శ్రీ ఇ.వి. పద్మనాభన్ ప్రారంభించిన నిరాహారదీక్ష నాల్గవరోజులో ప్రవేశించింది. ఈయన వారంరోజుల పాటు నిరశనదీక్ష జరపాలని నిర్ణయించారు.

రిపబ్లిక్ చీఫ్ ఇంజనీరు మేజర్ కె. రంగస్వామి సానుభూతిగా మొన్న రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

రేడియో స్టేషన్‌వద్ద పికెటింగ్

కొందరు టి. ఎస్. పి. వలంటీర్లు నిన్న స్థానిక రేడియో స్టేషన్ వద్ద పికెటింగ్ జరపగా పోలీసులు వారిని అరెస్టు చేశారు.

పోలీసులు శాంతియుతంగా పికెటింగ్ జరుపుతున్న వలంటీర్లను కొట్టారని, తనకు కూడా రెండు దెబ్బలు తగిలాయని ఖానన మండలివిభ్యురాలు శ్రీమతి ఈశ్వరీబాయి ఒక ప్రకటనలో ఆరోపించారు.

చల్లపల్లి కొట్లాటలో నలుగురికి గాయాలు

బంద్ సందర్భంగా వేర్పాటువాదులు, సమైక్యతావాదుల మధ్య ఘర్షణ

బందరు, ఫిబ్రవరి 11— ఇక్కడికి 10 మైళ్ళ దూరాన వున్న చల్లపల్లిలో వేర్పాటువాదులు, సమైక్యతావాదుల మధ్య నిన్న జరిగిన కొట్లాటలో నలుగురు గాయపడినట్టు పోలీసు అధికారవర్గాలవారికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

గాయపడినవారిని చికిత్సనిమిత్తం నిన్న రాత్రి ఇక్కడి జనరల్ ఆసుపత్రిలో చేర్చారు.

నిన్న బంద్ సందర్భంలో తన దుకాణాన్ని మూసివేయడానికి ఒక పాన్ దుకాణం యజమాని విరాకరించిన ఫలితంగా ఈ సంఘటన (కొట్లాట) జరిగినట్టు చెప్పబడుతున్నది.

విజయవాడ కంట్రాక్టర్ల సంఘం

విజయవాడ, ఫిబ్రవరి 11— విజయవాడ గాంధీనగరంలోని వెల్కం హోటల్ సెంటరులోగల కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు పార్కులో ఇటీవల శ్రీపిన్నింటి సీతారాం అధ్యక్షతన పై అసోసియేషన్ అధ్యక్షులైన శ్రీ పలాది శ్రీనివాసరావు జై ఆంధ్ర పతాకం ఆవిష్కరించారు. తదుపరి అసోసియేషన్ చీఫ్ సెక్రటరీ శ్రీ శివపురపు సీతారాం జై ఆంధ్ర బ్యాడ్జీలు, స్వీట్లు పంచారు. అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ, రెండు నిమిషాలు మౌనం వహించారు. శ్రీ పలాది శ్రీనివాసరావు ప్రసంగిస్తూ నేటికి 104 రోజులుగా శాంతియుతంగా జరుపుతున్న ప్రత్యేకాంధ్ర పోరాటం త్వరలోనే జయప్రదం కాగలదనే ఆశను వ్యక్తం చేశారు. శ్రీ పి. సోమరాజు వందన సమర్పణ చేశారు.



విజయవాడ లబ్బీపేటలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని తిరుమల—తిరుపతి దేవస్థానం తరపున చెయిర్మన్ శ్రీ గోకరాజు రంగరాజు స్వీకరిస్తున్నప్పటి దృశ్యం

పశ్చిమ గోదావరిలో దాళ్వాకు నీటి ఎద్దడి

45 వేల ఎకరాల పరిపైరుకు దెబ్బ అని ఎం. ఎల్. ఎ. శ్రీ జి. వెంకన్న ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసాపురం, ఫిబ్రవరి 11— అతంటా భావనపట్టులు శ్రీ గొట్టిముక్కల వెంకన్న ఈ కింది వివరం తెలియచేశారు:

"కడచిన మూడు వారాలనుంచి పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మెయిన్ కాల్వలోను, ఇతర లింక్ చానల్స్‌లోను నీరులేక పోయారు. మొట్టమొదట పమితులకు చెందిన 45 వేల ఎకరాలకుపైగా దాళ్వా పరిపైరుకు నష్టం వాటిల్లుతున్నది

రైతులు భయాందోళనలు చెందుతున్నారు. రైతులు హెచ్చు దిగుబడినిచ్చే వరి వంగడాలను పూడ్చి ఎరువులకు, పర్యవేక్షణ మందులకు ఎక్కువగా పెట్టుబడిపెట్టారు.

ప్రభుత్వం పి. డబ్ల్యు. డి. అధికారులు వెంటనే తగు చర్యలను తీసికొని కాల్వలలోకి నీటిని విడుదల చేయవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను.

నీరు లేనందున రైతులు నష్టపోవడమే కాక, వేలాది బస్తాల ధాన్యాన్ని దేశం కోల్పోతుంది."

ఆంధ్ర పోలీసులకు సాంఘిక బహిష్కరణ

విజయవాడ, ఫిబ్రవరి 11 — "ఆంధ్రసేన" అధ్యక్షుడు శ్రీ మాదాల జానకిరాం ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"నేడు జరిగిన విజయవాడలో ఆంధ్రసేన ఆదేశించిన షట్ సూత్ర కార్యక్రమం నిర్వహణకు సభ్యులు కృషి సల్పుతున్నందుకు అభినందిస్తున్నాము. ముఖ్యంగా నెల్లూరు శాఖ వారు జరుపుతున్న తీవ్ర కృషిని ప్రత్యేకించి అభినందిస్తున్నాము.

షట్‌సూత్ర కార్యక్రమంలో ఆంధ్ర పోలీసు వారిని సాంఘిక బహిష్కరణ గావించమని ఆదేశించాం. 10 వ తారీఖున ఆంధ్రులు నిరసన దినం జరుపు రోజున ఆంధ్రులైన పోలీసువారిని పనిలోకి వెళ్ళకుండా తట్టుదిట్టం చేయమని ఆదేశించాం. ఈ ఆదేశానుసారం నెల్లూరు శాఖవారు జరిపిన కృషి క్లాసిసియమైనది.

ఆంధ్రుల జాతి భాగ్యోదయంకోసం జరుపుతున్న ఈ మహోద్యమంలో, ఆంధ్రులైన పోలీసువారు చేరకపోగా, ఉద్యమకారులు అమాంతి తెలిపి, వారి అరెస్టులకు కారకులవుతున్న ఆంధ్ర పోలీసులు క్షమించరాని నేరం చేస్తున్నారని ఆంధ్రసేన భావిస్తున్నది.

సి.ఆర్.పి. వారి చర్యలవల్ల ఆంధ్ర ప్రాంత పోలీసువారు విప్లవహ చెందియున్నారు. వారిలో కలిగిన ఉన్మాహాను ఆసరాగా చేసుకొని ఆంధ్ర పోలీసులలో వున్న ఆంధ్రత్వాన్ని మేల్కొలిపి, వారిలో ప్రవహిస్తున్న రక్తం, ఇతరులది కాదని, ఆంధ్రులదేనని తెలుసుకునేలా చేయండి.

ఆంధ్ర పోలీసులు, తమలోవున్న క్రమశిక్షణ వల్లగాని, ఆశాజీవులున్న వ్యక్తుల మనస్తత్వం వల్లనైతేనేమి, పనులలోకి వెళ్ళాలని తీర్మానించేస్థితి. ప్రతి పోలీసు ఉద్యోగి ఇంటిని, ఆంధ్రసేన మహిళా సభ్యులు వెళ్ళి, ఇళ్లలో వున్న స్త్రీలకు నచ్చచెప్పండి. ఈ ఉద్యమంలో పురుషులకంటే స్త్రీలే ముందున్నారు. పోలీసు వారి స్త్రీలలో వుండే, ఆంధ్రత్వాన్ని, అమ్మవారి మహిమాన్ని, మాతృ హృదయాన్ని మేల్కొలపండి. వారి ద్వారా తమ పురుషులపై వత్తిడితెచ్చే ఏర్పాట్లు చేయండి. ఈ పని చేసిన రోజు మనంతీసుకున్న కార్యక్రమంలో తప్పక కృతకృత్యులం కాగలమని నమ్ముతున్నాము.

పోలీసువారు, మన ఆదేశం పాటించవల్లయితే, వారికి, వారి కుటుంబాలకు, పాలు, కూరగాయలు, నష్టమయితే వారిని విరోధించండి. ఎవిపాటలవారిని వారి యిళ్ళ తెళ్లకుండా చేయండి. వాడు తిరిగడానికి ఉపయోగించే వాహనాలకు పెట్రోలు, ఆయిలు అందకుండా ఏర్పాట్లు చేయండి మొత్తం మీద వాడు వారి కుటుంబాలవారు ఇల్లు కదలి బయటకు రాలేని పరిస్థితి కల్పించండి.

ఈ ఉద్యమ కాలంలో పోలీసులకు అండగా హోంగార్డులుంటున్నారు. వీరిని వుద్యమకాలమంతా పనిలోకి వెళ్ళకుండా నిరోధించండి.

పై కార్యక్రమంలో నిర్వహణకు ఆంధ్రసేన సభ్యులు, ద్విగుణీకృత ప్రోత్సాహముతో పని చేస్తారని ఆశిస్తాము.

బందరులో స్తంభించిన ప్రజా జీవితం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఫిబ్రవరి 11— ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం ప్రారంభమైన నూరురోజులు దాటిపోయాయి. ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింపచేయాలని నాయకులు ఉన్మాసాలు యిస్తున్న మేరకు ప్రత్యేకరాష్ట్ర ఉద్యమకారులు, అర్బన్ ఆఫీసులను, మ్యూనిసిపాలిటీ, ఆఫీసులు తెరచినా పనిచేసేవారు లేరు.

ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోవడంఎలావున్నా పౌర జీవితమే స్తంభించిపోయింది.

కరెంటు కొరతవల్లగాని, మరే ఇతర కారణాలవల్లనైతేనేమి బందరు పౌరులకు త్రాగడానికి నీరులేదు. పంపులలో నిర్ణీత కాలం ప్రవాహం నీరువచ్చి ఎంతకాలమైనదో చెప్పలేము.

సముద్రతీర ప్రాంతం అవడంవల్ల, దాపులనీరు, బోరింగు పంపులలో నీరు కాచు ఉప్పగా వుంటాయి. అందుచేత బందరు ప్రజలు పంపునీటి మీదనే ఆధారపడి వున్నారు. తిండి లేకపోయినా కడుపునిండా నీరుత్రాగి ప్రతికడానికి కూడా ఇక్కడి ప్రజలు నోచుకోలేదు. మంచినీటి సమస్య ప్రజలను దుర్భరంగా వున్నది. యమయాతనలు అనుభవిస్తున్నారు.

మాజీ ఉప ముఖ్యమంత్రి ఫిబ్రవరి 5 తర్వాత "మహాప్రస్థానం" అని హెచ్చరిక చేయడంవల్ల సోడా సిలిండర్లు, బోసా జుట్టు దొరికినవి దొరికినట్లు పోలీసులు వశపర్చుకున్నారు. దాహం తీర్చుకోడానికి మంచినీరు లేకపోయినా సోడానిళ్ళుకూడా కడువయ్యాయి.

బందరు వ్యాపార కేంద్రం కాదు, రైల్వే సెంటరుకాదు. అందుచేత ఎవరూ యిక్కడకు వచ్చే ఎవి అంతగా లేదు. జిల్లాకేంద్రం కావడంవల్ల అఫీసు పనులమీద, కోర్టుపనుల మీద యిక్కడకు వచ్చినవారికి హోటలు వ్యాపారాలు, తదితర వ్యాపారాలు ఇక్కడ జరుగుతూవుంటాయి. ఉద్యమం పేరుతో ఆఫీసులన్నీ మూతపడడంవల్ల వ్యాపారం తగ్గిపోయింది.

మిల్లులలో ధాన్యం అమ్ముకున్న రైతులకు మిల్లు యజమానులు డబ్బు యివ్వలేకపోతున్నారు. ఆందోళనకారులు బ్యాంకులను మూయించివేయడంవల్ల బ్యాంకి లావాదేవిలు స్తంభించిపోవడంవల్ల వ్యాపారులు, మిల్లర్లు, వ్యక్తులు అనేక ఆగచాట్లకులోనవుతున్నారు.

రైళ్లు లేవు. ఆర్.టి.సి. బస్సులు లేవు. టూరిస్టు బస్సులు అంతగా తిరగడం లేదు. సామాన్యులకి టాక్సీ అందుబాటులో లేదు. ఎంత అర్జంటు పని వున్నా ఎక్కడి వారు అక్కడే స్తంభించిపోయారు.

పెట్రోలు దిగుమతి లేని కారణంగా టాక్సీలు, స్వంతకార్లు, సిటీ బస్సులు కూడా ఆగిపోయే ప్రమాదం సంభవించింది.

కరెంటుకొరత వేసవితో పట్టణమంతా అంధకారంలో మునిగిపోయింది.

విజయవాడ, ఫిబ్రవరి 11— పటమటలో గ్రామస్థుల సహకార సానుభూతులతో నమూనాచేసిన 31 బస్తాల బియ్యాన్ని యువజన సంఘంవారి ఆధ్వర్యాన పటమట సెంటరులో పటమట, ఇతర ప్రాంతాలలో ఉద్యోగాలు చేస్తూ ఇక్కడ నివసిస్తున్న అన్ని డిపార్టుమెంటులకు చెందిన ఎస్.జి.ఓ.లకు పంచారు.

"ఎన్ని కష్టాలున్నా కలసికట్టుగా ముందుకు పోదాం"

శ్రీ డి. బాపయ్య విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 11— ఆంధ్రప్రదేశ్ లైవెస్టియేట్స్ ఇంజనీర్స్ సంఘం అధ్యక్షుడు శ్రీ డి. బాపయ్య ఇలా ప్రకటిస్తున్నారు:

"గత మూడు నెలలుగా ఆంధ్రలో ఆంధ్రోద్యమం ప్రకటనా ఉద్యమంగా మారి ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధంలేకుండా ముఖ్యంగా సివిల్ సర్వంట్స్, సివిల్ అసిస్టెంటు సర్వంట్స్, జూనియర్ ఇంజనీర్లు, డిప్లొమా ఇంజనీర్లు, గజిటెడ్, నాన్-గజిటెడ్ ఉద్యోగులు అనేక తదితర సంస్థలు ప్రజా పద్ధుమంలో చేరి రెండు నెలలుగా పమ్మెను కొనసాగిస్తున్నారు. వీరందరు నెలసరి జీతాల మీద ఆధారపడినవారు. అనేక కష్టనష్టాలకు గురవుతున్నారు.

ఉద్యమంలో అనేక కష్టనష్టాలు వుండకతప్పవు. మహాత్మా గాంధి స్వాతంత్ర్య పోరాటంలో చావో, బ్రతుకో అనే నినాదం ఇచ్చి స్వాతంత్ర్యోద్యమాన్ని నడిపించారు. అంతిమ విజయాన్ని పొందారు

ఇప్పటివరకు మనమందరం సంఘటిత శక్తితో కష్టనష్టాలకు ఓర్చి సమ్మెచేస్తున్నాం మనమంతా కలసికుంటేనే కలదు సుఖం అన్నట్టు ఈ ఉద్యమం విజయవాడకు మనమంతా ఎట్టివంగా సంయుక్తంగా అంతిమదశ వరకు పోరాటం సాగిద్దాం.

మనయెడల రాజకీయ నాయకులు, పలు వ్యాపార సంస్థలు, దాతలు అనేకమంది ముందుకువచ్చి ఆర్థిక సహాయం చేస్తున్నారు. అది మనందరికి తృప్తికరంగలేదు. మరికొంత ఆర్థిక సహాయం అందజేస్తూ, ఉద్యమంలో సమ్మెచేస్తున్న అనేక సంస్థలకు అండదండగా వుండగలదని ఆశిస్తున్నాను."

ఎనికేపాడు మహిళల ఆదర్శం

విజయవాడ, ఫిబ్రవ 11— ఎనికేపాడు గ్రామ ఆంధ్రసేన మహిళా విభాగవాడు. శ్రీమతి త్రిపురనేని మాణిక్యమ్మ, యలమంచిలి చెలికలపాటి, కాజ రూపాన్, కె సుధారాణి, సుంకర అన్నపూర్ణమ్మ ఆధ్వర్యాన ఎనికేపాడు గ్రామంలో మహిళల తరపున రు. 600 లు. రెండున్నర బస్తాల బియ్యం ప్రోగుచేసి పశ్చిమ కృష్ణా ఎస్. జి ఓల సహాయార్థం పశ్చిమ కృష్ణా ఆర్థిక సంఘ సభ్యుల సమక్షంలో ఆ సంఘ కన్వీనర్ శ్రీ కలపాల సీతారామయ్యకు కరారంగా అందచేశారు.

పశ్చిమ కృష్ణాజిల్లా ఆర్థిక సంఘం తరపున అభినందనాలు తెల్పుతూ: ఈ విషయంలో మిక్కిలి శ్రమించినందుకు శ్రీ కోనేరు కృష్ణారావును ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెల్పుతూ ఆ గ్రామప్రజలు ఇంకనూ ఎక్కువగా విరాళాలు ప్రోగుచేసి ఎస్. జి. ఓలకు యిచ్చి ఉద్యమ పటిష్టతకు తోడ్పడగలరని ఆశిస్తున్నట్టు ప్రకటించారు.

విజయవాడ కంట్రాక్టర్ల సంఘం

విజయవాడ, ఫిబ్రవరి 11— విజయవాడ గాంధీనగరంలోని వెల్కం హోటల్ సెంటరులోగల కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు పార్కులో ఇటీవల శ్రీపిన్నింటి సీతారాం అధ్యక్షతన పై అసోసియేషన్ అధ్యక్షులైన శ్రీ పలాది శ్రీనివాసరావు జై ఆంధ్ర పతాకం ఆవిష్కరించారు. తదుపరి అసోసియేషన్ చీఫ్ సెక్రటరీ శ్రీ శివపురపు సీతారాం జై ఆంధ్ర బ్యాడ్జీలు, స్వీట్లు పంచారు. అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ, రెండు నిమిషాలు మౌనం వహించారు. శ్రీ పలాది శ్రీనివాసరావు ప్రసంగిస్తూ నేటికి 104 రోజులుగా శాంతియుతంగా జరుపుతున్న ప్రత్యేకాంధ్ర పోరాటం త్వరలోనే జయప్రదం కాగలదనే ఆశను వ్యక్తం చేశారు. శ్రీ పి. సోమరాజు వందన సమర్పణ చేశారు.

సి. ఆర్. పి. పైశాచిక చర్యలు

డాక్టర్ రామారావుపై అఘాయిత్యానికి విప్లవసేన, ప్రజావాహినినాయకుల ఖండన

విజయవాడ, ఫిబ్రవరి 11— నిన్న మధ్యాహ్నం డాక్టర్ ఎమ్. డి. రామారావును, వందలాది ప్రజల సమక్షంలో అవమానంగా బంధనివేయడానికి సి.ఆర్.పి. ప్రయత్నించిందని, ఇది రక్తమాంసాలున్న ప్రతివ్యక్తిని కదలించివేయడమేగాక విపరీతంగా రెచ్చగొట్టే విధంగా వుందని ఆంధ్ర విప్లవసేన అధ్యక్షుడు శ్రీ బి.ఎల్. నారాయణరావు, ఆంధ్ర ప్రజా వాహిని అధ్యక్షుడు శ్రీ పి.హెచ్. నారాయణరావు ఒక సంయుక్త ప్రకటనలో విమర్శించారు.

"ప్రశాంతంగా పికెటింగ్ చేస్తున్న ప్రదర్శకులపైకి సి.ఆర్.పి. రాక్షస ప్రవృత్తితో ప్రక్కనున్న పోలీసుడాపికి ప్రయత్నించగా, వామీగా పోలీసుండి" అని ఆవేశనతో నేల మీద పడుతున్న డాక్టర్ రామారావు మీదకు లారీని పోనీయగా ఆయన కాళ్ళు చితికిన దృశ్యం వందలాదిమంది చూశారు.

సి. ఆర్. పి. మిలిటరీ దర్పాలు చూస్తూవుంటే వీరికి నీతి నియమం, అధికారులంటూవుంటే వారికిఅడుపు అజ్ఞవున్నట్టు తలిపించడం లేదు.

ప్రభుత్వం ఇలా పైశాచికంగా ప్రవర్తించి ఉద్యమాన్ని కొంతకాలం ఆపగలదేమోగాని ప్రజలనుంచి శాశ్వతంగా దూరమవుతుంది. ఇది గుర్తించి అయినా ప్రభుత్వం తన రాక్షస దాడులను ఉపసంహరించకపోతే ప్రశాంతంగా వున్న ప్రజల నెత్తుడును మరుగు కట్టించాలనుకుంటే అందులో ప్రభుత్వం కూడా ఆహుతికాక తప్పదు.

"దేశభక్తి, ప్రభుభక్తి, కర్తవ్యదీక్ష జిల్లా అధికారుల నుంచి మట్టివట్టలు మోసే సామాన్యునివరకు వుంటాయి. ఉద్యమం అనంతరం ప్రజాభిమానం చూరిగొనవలసిన అవసరాన్ని "ప్రస్తుతం ప్రభుభక్తి చూపిస్తున్న" అందరికీ, నోటిమాటగా, కలంపోటుతో ప్రాణాలు తీస్తున్న వారందరికీ వుందని మనవి చేస్తున్నాము. కార్యకర్తగా ప్రజా ద్రోహులని అనిపించుకోవలదని హెచ్చరిస్తున్నాము"

"ఆంధ్రప్రదేశ్ విభజనపై ప్రధానికి నచ్చచెప్పండి"

దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులకు శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ సుబ్బరాజు విజ్ఞప్తి

కొత్తపేట, ఫిబ్రవరి 11— దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల దృష్ట్యా ప్రధానికి నచ్చచెప్పి, వెంటనే ఆంధ్రప్రదేశ్ విభజన జరిగేటట్టు దూడాలని ఆంధ్ర కేంద్ర కార్యదరిశి సమితి ఉపాధ్యక్షులు శ్రీ ప్రగడ కోటయ్య, కార్యదర్శి శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు మహారాష్ట్ర, మైసూరు, కేరళ, తమిళనాడు ముఖ్యులకు విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత పరిస్థితులు దృష్ట్యా ఆంధ్రలో విమానాల రాకపోకలు ఇతర రవాణా కలిపి పోయింది. కెరోసిన్, కెరిగ్రాస్సు వంటి వాటికు అంతిరాయంకలిగి, ఆహారధాన్యాలు, పెట్రోల్, లాగ్గు వస్త్రాలరవాణా స్తంభించింది. చీనీపల్లు ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో పరిశ్రమలకు దెబ్బతగిలింది అని పేర్కొన్నారు

దీనివల్ల దక్షిణాది రాష్ట్రాలలో పరిశ్రమలలో, మద్రాస్ రేవులో పెక్కు మందికి ఉపాధి సౌకర్యాలు పోయినవని వీరు వివరించారు.

ఆంధ్ర ఉద్యమం ఇప్పుడు ఆంధ్రులకు మాత్రమే పరిమితం కాదని, ఆంధ్రప్రదేశ్ ఇరుగుపొరుగు రాష్ట్రాలైన దక్షిణాది రాష్ట్రాలన్నిటికి దీని ప్రభావం వుంటుందని వీరు పేర్కొన్నారు.

అందువల్ల ఆంధ్ర ఉద్యమం వల్ల ఎర్పడిన తీవ్రమైన పరిస్థితిని తమిళనాడు, మైసూరు, కేరళ, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు వెంటనే గుర్తించి, ఆంధ్రప్రదేశ్ విభజన జరగాలన్న ఆంధ్రుల న్యాయమైన కోర్కెను అంగీకరించేటట్టు కేంద్రంపై వత్తిడి తేవాలని వీరు విజ్ఞప్తి చేశారు.

శ్రీ కె. లాల్ మోహన్

విజయవాడ ఆటోక్లబ్ కార్యదర్శిగా ఎన్నిక

విజయవాడ, ఫిబ్రవరి 11— ట్వింక్లర్స్ ప్రొప్రయిటర్ శ్రీ కె. లాల్ మోహన్ విజయవాడ ఆటోక్లబ్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

ఆటోక్లబ్ సభ్యులు ఇటీవల సమావేశం జరిపి, 1973వ సంవత్సరానికి ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ వి. ఎస్. ఆర్. శాస్త్రి, ఉపాధ్యక్షులు: శ్రీ ఎస్. వి. సుబ్బారావు, కార్యదర్శి: శ్రీ కె లాల్ మోహన్, సహాయ కార్యదర్శి: శ్రీ జి. మురళీకృష్ణ, కోశాధికారి: శ్రీ జె. వి. ఎస్. కె. దాసరిరావు, కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు టి. బాలసత్యనారాయణ, పి. వెంకట్రాయుడు, ఎమ్. పూర్ణచంద్రరావు, యు. మధుసూదనరావు, వై. రంగారావు జి. వి. నాగేశ్వరరావు, వి. రాజగోపాలరావు.

ప్రొద్దుటూరులో విద్యార్థి మృతి

మైదుకూరు పోస్టాఫీసు దహనం సందర్భంగా గాయపడిన వ్యక్తి

కడప, ఫిబ్రవరి 11— ఈ నెల ఎనిమిదవ తేదీన మైదుకూరులో పబ్ పోస్టాఫీసుకు నిప్పు పెడుతున్న సందర్భంగా తీవ్రంగా గాయాలు తగిలిన శ్రీ సుబ్బారాయుడు అనే విద్యార్థి ప్రొద్దుటూరులోని ఒక ప్రైవేటు వైద్యశాలలో చనిపోయినట్టు ఇక్కడకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

తమలపాకు వ్యాపారానికి గడ్డు పరిస్థితి

ఆందోళన మూలంగా రోజుకు లక్ష రూపాయల నష్టం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పొన్నూరు, ఫిబ్రవరి 11— ప్రత్యేకాంధ్ర ఉద్యమం మూలంగా ఆంధ్ర ప్రాంతంలో తమలపాకుల వ్యాపారం తీవ్రంగా దెబ్బతిన్నది. రోజుకు లక్ష రూపాయల విలువ జేసే తమలపాకుల రవాణా పూర్తిగా స్థంభించిపోయింది.

ఉద్యమానికి పూర్వం ఈ వ్యాపారం రోడ్డు, రైలు రవాణా ద్వారా మహారాష్ట్ర, బీహార్, బెంగాల్, మధ్యప్రదేశ్, మద్రాస్, కేరళ, బంగ్లాదేశ్‌లకు సరఫరా అవుతుండేది.

రైల్వే బుకింగ్ పూర్తిగా నిలిపివేశారు. లారీల రిజిస్ట్రేషన్ రిన్యూవల్ చేయించని కారణంగా వాటి రవాణాకూడా ఆగిపోయింది. ఆంధ్ర ప్రాంతంలో వి లారీలు రిజిస్ట్రేషన్ రిన్యూవల్ చేయని కారణంగా ఇతర రాష్ట్రాలవారు అభ్యంతరం చెప్పుతున్నారు.

ఆంధ్ర ప్రాంతంలో పన్నులు వసూలు చేసే బాధ్యతల కార్యాలయాలు పనిచేయని దింలేదని లారీ యజమానులు ఎంత చెప్పినప్పటికి ఇతర రాష్ట్రాల అధికారులు వినడంలే

రాష్ట్ర సాధనకోసం శాంతియుత ఉద్యమం

శ్రీ సాగి సూర్యనారాయణరాజు విజ్ఞప్తి

తుని సహకార మార్కెటింగ్ సొసైటీచే ఉద్యోగులకు వంద క్వింటాల్స్ బియ్యం ఋణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తుని, ఫిబ్రవరి 11— ఇక్కడకు సమీపంలో తీమవరం తోట గ్రామంలో బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రత్యేకాంధ్ర రాష్ట్రం సాధించడానికి జరిగే ఉద్యమంలో హింసాయుత చర్యలను విడనాడాలని మాజీ మంత్రి శ్రీ రాజా సాగి సూర్యనారాయణ రాజు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ఆందోళనను శాంతియుతంగా నిర్వహించాలని ఆయన కోరారు.

స్థానిక ఎం. ఎల్. ఎ. శ్రీమతి విజయలక్ష్మి, మహిళలు ఉద్యమంలో ముందుకు రావాలని విజ్ఞప్తిచేశారు.

ఉద్యమానికి జీవం విద్యార్థులని, ఎన్. జి. ఓ.లు వెన్నెముక అని ఆమె వర్ణించారు. ఎన్. జి. ఓ.లకు నిరవిగా సహాయం చేయాలని సూచించారు.

శ్రీ దంతులూరి జగన్నాథరాజు కూడా ఉపన్యసించారు.

సభకు సర్పంచ్ శ్రీ గోపాలరాజు అధ్యక్షతవహించారు.

ఉద్యోగులకు సహాయం

తుని సహకార మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ రాజా బుల్లిబాబు, తుని మునిసిపాలిటీ, అన్నవరం ఎంపాయీస్ సమితి ఉద్యోగులకు, ఎన్. జి. ఓ. లకు వంద క్వింటాల్స్ బియ్యం ఋణంగా ఇచ్చారు. ఇది కాక ఇదివరకే 20 వేల రూపాయల నగదు ఋణంగా ఇచ్చి వున్నారు.

పోలీసు సేవన్ అవరణలో ప్రవేశించి జై ఆంధ్ర పతాకావిష్కరణకు ప్రయత్నించిన విద్యార్థులను సబ్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేశారు.

అరెస్టయినవారిలో శ్రీయుతులు వి. శేఖర్, ఎస్. వెంకటేశ్వర్లు, జి. సత్యనారాయణ, సి.హెచ్. రామకృష్ణ, ఇ. రాజేశ్వరరావు, వై. మురళీకృష్ణ వున్నారు. వీరిని తరువాత బెయిల్‌పై విడుదల చేశారు.

ముస్లింల ఉరేగింపు

మొన్న తుని, పాయకరావుపేటలలోని ముస్లింలు ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోసమై ఊరేగింపు జరిపారు. మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఆందోళనలో ప్రాణాలు కోల్పోయినవారి స్మృత్యర్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. మహమ్మద్ అబ్దుల్‌లతీఫ్ ఊరేగింపుకు నాయకత్వం వహించారు.

తరువాత వీరు స్థానిక ఎమ్. ఎల్. ఎ. శ్రీమతి విజయలక్ష్మి వద్దకు వెళ్ళి, ప్రత్యేకాంధ్ర ఉద్యమాన్ని పూర్తిగా బలపరుస్తామని హామీ నిచ్చారు.

'పైసా సహాయం అందని క్లాస్ IV ప్రభుత్వోద్యోగులు'

కార్యదర్శి వివరణ

ఒంగోలు, ఫిబ్రవరి 11— ఆంధ్ర అసోసియేషన్ డిపార్టుమెంటు క్లాస్ IV ఎంప్లాయీస్ స్టేట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. రహ్మానుద్దీన్, శ్రీ ఎస్. ఎ. గిపూర్ వేరొక పత్రికా ప్రకటనలో ఈ కింది విధంగా తెలియచేశారు.

"వివిధ ఉద్యోగులతోపాటు రిజిస్ట్రేషన్ శాఖ గెజిటెడ్, మొదటి క్లాసు, IV వరకు ఇంధనపు ఎమ్మెలో వున్నారు. ఏ శాఖకు ఆ శాఖగా మా సదే రాష్ట్రంలో మా శాఖ క్లాస్ పోర్ ఎక్కువ. జిల్లా ఆఫీసులో ఎనమందు గురు గ్రామ పట్టణ ఆఫీసులలో ఇరువురేసి క్లాస్ పోర్ వున్నారు.

ఫిర్కా జిల్లా, తాలూకా గ్రామాలలోని మా క్లాస్ పోర్ వారికి నేటికి ధాన్య భాండంలో కాని, డబ్బు రూపంలో కాని ఒక్క పైసాకూడా అందక, వారు అనేక బాధలకు గురవుతున్నారు.

వాతకు, వహ్యవాయలు, ప్రజలు ప్రజాస్వామ్యంలో పాల్గొంటున్న ఉద్యోగులకు అనేక విధాలుగా సహకరిస్తున్నారు జిల్లా తాలూకా ఎన్. జి. ఓ. లు క్లాస్ పోర్ ప్రతినిధులు ఈ సహకారాలను దుర్వినియోగ పరిచక. వ్యక్తిగతంగా, వారి శాఖలవారికే పరిమితం అని కాని భావించక, సమ్మె చేస్తున్న ఉద్యోగులందరిలో రిజిస్ట్రేషన్ శాఖ క్లాస్ IV జీతంలోకి అన్నయూ పేజీ సహకరించుటంవలనిది గా ప్రతివిడు లందరికి విజ్ఞప్తిచేస్తున్నాను.

సమ్మె కొనసాగింపు

ఉద్యోగులు ఉద్యమాన్ని పాగించి, విజయం సాధించేవరకు విడవరని ముక్కోటి ఆంధ్రులకు తెలుసు.

రాష్ట్రపతి పాలనను నిరసించినప్పటికి, గౌరవ్యుడు ప్రభుత్వం ప్రతినిధులు, మాజీ మంత్రులు "సమ్మెను విరమించవలసిన" విజ్ఞప్తులు చేసినప్పటికి, త్రోసివేస్తూ, అనేక కష్టనష్టాలకు లోనయిన ఉద్యోగులపై "సమ్మె విరమణకు ప్రయత్నిస్తున్నట్టు వదంతులు శేవడం సమంజసం కాదు.

శ్రీ కరిన్ ఉద్యోగుల విషయమై చేసిన ప్రకటనలు వారి ఊహాగానాలే, నేటి కి ఏ ఎలాంటి రుజువులు లేవు. విరి ప్రకటనకు సమాధానం ఇంచవగాలలోని ఆంధ్ర గెజెటెడ్ ఉద్యోగులు సమ్మెనుకొనసాగించడానికి నిర్ణయించడమే. శ్రీ శంకరగిరిలో ఉద్యోగ వాయకులు ప్రత్యేక రాష్ట్రనిర్ధితే మంతనాలు జరిపారు.

ఎలాంటి వదంతులను, లేవిపోని పుకార్లను ప్రచారంచేయక, ప్రజలను రెచ్చగొట్టక, నేటికి ఉద్యమంలో కీలకపాత్ర వహించిన ఉద్యోగుల ఐక్యతను భంగపరచక, రాజకీయ తంత్రాలకు తావివ్వక, ప్రత్యేక రాష్ట్రం సిద్ధించే తరుణంలో ఉద్యమాన్ని కుంటుపరచే ప్రయత్నాలు జరగక, ప్రత్యేక రాష్ట్రం వచ్చేవరకు తమ పదులకు ఉద్యోగులు హాజరుకారన్న సత్యాన్ని నాయకులు, ప్రజలు తెలుసుకొనవలసినదిగా విజ్ఞప్తిచేస్తున్నారు.

ఆంధ్ర ఉద్యోగులు ఆవమర్దలు కారని, ప్రతి ఉద్యోగి సమ్మెను కొనసాగించగలరని రాష్ట్రసంఘం తరపున తెలుపుతున్నాం.

పిజయనగరం ఎన్. జి. ఓ. లకు లక్షరూపాయలఋణం

సహకార బ్యాంకి వితరణ

విజయనగరం, ఫిబ్రవరి 11— ప్రత్యేకాంధ్ర రాష్ట్రంకోసం సమ్మెచేస్తున్న ఎన్. జి. ఓ. ల సహాయార్థం విజయనగరం సహకార బ్యాంకి ఈనెల ఎనిమిదవ తేదీన 750 మంది ఎన్.జి.ఓ. లకు ఒక్కొక్కరికి రు. 250 ల చొప్పున ఋణంగా ఇచ్చింది. మొత్తం రూ. 1,50 000 ల అయ్యింది.

బ్యాంకి ప్రస్తుతం 500 మంది మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్ టీచర్సును పక్షులుగా చేర్చుకుంది. వారికి ఈ నెల 16 వ తేదీన ఒక్కొక్కరికి రు. 200 ల చొప్పున ఋణంగా చెల్లిస్తుంది. ఈ సొమ్మును వారు వేతనాలు అందడం మొదలైన తర్వాత 24 నెలసరి వాయిదాలలో తిరిగి చెల్లించాలి.

ఈ విషయం బ్యాంకి అధ్యక్షులు శ్రీ పి. గోపాలం తెలియచేశారు.

Printed and Published by
K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor :
Narla Venkateswara Rao

ఆంధ్ర ప్రాంతంలో మరికొన్ని చోట్ల సామూహిక నిరాహార దీక్షలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఫిబ్రవరి 11 — విరమణ దినం సందర్భంగా నిన్న ఇక్కడ సుబ్రహ్మణ్య మైదానంలో ఏర్పాటుచేసిన సామూహిక నిరాహారదీక్ష శిబిరంలో సుమారు 150 మంది పాల్గొన్నారు. వీరిలో 50 మంది మహిళలు.

దీక్షలో పాల్గొన్నవారిలో డాక్టర్ ఎ. జి. నాగేశ్వరరావు, శ్రీక్రొవ్విడి లింగరాజుకూడా వున్నారు.

ఇంకా శ్రీయుతులు వాకా అప్పారావుస్వామి, ఎస్. కేదారేశ్వరుడు, శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి, తంగిరాల సత్యలక్ష్మీదేవి, దాట్ల సత్యవతి రాజు, కంటిపూడి కమలాదేవి, కొమేశ్వరమ్మ ప్రభృతులు కూడా పాల్గొన్నారు.

రిలే నిరాహారదీక్షలలో ఎన్. జి. ఓ.లు విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

గాంధేయాయది శ్రీదికిక సూర్యప్రకాశరావు రఘుపతి రాఘవ రాజారాం భజన చేశారు.

శ్రీ ఎమ్. జి.వి.ఎస్.ఆర్. శర్మ అరెస్టు పట్ల రాజమండ్రి న్యాయవాదుల సంఘం విరమణ తెలిపింది.

శ్రీ ఎమ్. నారాయణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ నండూరి బంగారయ్య మృతికి సంతాపం తెలుపుతూ ఒక తీర్మానం చేశారు.

చీరాల

చీరాల, ఫిబ్రవరి 11— కారంచేడులో కారదా మహిళా మండలికి చెందిన 50 మంది మహిళలు నిన్న సామూహిక రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. వీరు స్టేట్ బ్యాంకి వద్ద పికెటింగ్ జరిపి, ఉద్యోగులను పని చేయకుండా నిరోధించారు.

అది ఆంధ్ర క్రైస్తవ యూత్‌లీగ్ వారుకూడా నిరాహారదీక్షలలో పాల్గొన్నారు.

నాయకుల ప్రకటన

ప్రకాశం జిల్లా కార్యాచరణ సంఘం అధ్యక్షులు శ్రీ వై.ఆర్. కె. రెడ్డి పట్టణ కార్యాచరణ సంఘం అధ్యక్షులు శ్రీ జి. ఆనందరావు, శ్రీయుతులు వై.శ్రీహరి, టి. మాధవరావు ఒక సంయుక్త ప్రకటన చేస్తూ స్థానిక పోలీసులు సే.ఆర్.పి. తో కలసి శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న వారిని కర్రలోనడుస్తున్నారని విమర్శించారు.

రాత్రి సమయాలలో ఇళ్ళలో ప్రవేశించి స్త్రీలను అసవసరమైన ప్రశ్నలతో బెదిరిస్తున్నారని వీరు పేర్కొన్నారు.

ఇట్టిదర్యాలు ప్రజలను రెచ్చగొడతాయనివారు హెచ్చరించారు.

శ్రీ వై. ఆర్. కె రెడ్డి, కావనపట్టుడు శ్రీ జి. కోటయ్య ఒక ప్రకటనచేస్తూ పోలీసులు నిర్బంధ, లోనికి తీసుకున్న ఆందోళనకారులను నిర్దాక్షిణ్యంగా కొట్టి ముఖ్యమైన నాయకుల పేర్లు తెలుసుకొనడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

ఆహార ధాన్యాలరవాణా కొనసాగినివ్వాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. కొనుగోలుదార్లు, ఆహార ధాన్యాలను ఉత్పత్తిదారులు ఉద్యమానికి తోడ్పడాలని విజ్ఞప్తిచేశారు.

కర్నూలులో

కర్నూలు, ఫిబ్రవరి 10 — పట్టణ కార్యాచరణ సమితి ఆధ్వర్యాన స్థానిక కొండారెడ్డి బురుజువద్ద నేడు కొనసాగిన సామూహిక రిలే నిరాహారదీక్షలో సుమారు వందమంది వేర్పాటువాదులు పాల్గొన్నారు.

వారిలో కాసపపట్యుడు శ్రీ బి. రహీం ఖాన్, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య, మోటూరు యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వెంకటస్వామి, బైపాసుపుం రామయ్య, ముగ్గురు బాలికలు, ప్రెస్ ఉద్యోగులు కలరు.

కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటైన ఈ రిలే దీక్షల శిబిరానికి గవర్నమెంట్ ప్రెస్ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీ కె. ఏ. శేషగిరిరావు ప్రారంభోత్సవం చేశారు.

కర్నూలు ఆసుపత్రి నుంచి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి విడుదల

వైద్య పరీక్ష నిమిత్తం నిన్న ఇక్కడ జనరల్ ఆసుపత్రిలో చేరిన రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డిని నేడు ఆసుపత్రి నుంచి విడుదల చేశారు.

చీరాలలో 200 మంది నిరశన దీక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, ఫిబ్రవరి 11— ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలని కోరుతూ, సభకుల డిక్లెన్సన్ ఇండియా సుమారు రెండు వందలమంది ప్రజలు నేడిక్కడ సామూహిక రిలే నిరశన దీక్షలు ప్రారంభించారు.

పోలీసు స్టేషన్‌కు ఎదురుగా ఏర్పాటు చేసిన శిబిరంలో జరిగిన దీక్షలకు కావన సభ్యుడు శ్రీ జి. కోటయ్య, ప్రకాశం జిల్లా కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ వై. ఆర్. కె. రెడ్డి, పట్టణ కాంగ్రెసు మాజీఅధ్యక్షుడు శ్రీ ఎచ్చిపులుసు సుబ్రహ్మణ్యం, శ్రీయుతులు టి. శ్రీరామమూర్తి, గంగాధరరావు, వి. యోగేశ్వరరావు, కె. కుమార్, శ్రీమతులు వి. సుబ్బమ్మ, కె. కమలమ్మ నాయకత్వం వహించారు.

కావనమండలి సభ్యుడు శ్రీ అక్కల కోటయ్య నాయకత్వాన మరి 50 మంది చీరాలలో రిలే నిరశనదీక్ష కొనసాగించారు.

మొవ్వలో సామూహిక నిరాహారదీక్ష

మొవ్వ, ఫిబ్రవరి 11 — మొవ్వలో సామూహిక నిరాహారదీక్షలో 1700 మంది పాల్గొన్నారు. శ్రీ పండిన వెంకట బసవకుటుంబరావు సర్పంచ్ నాయకత్వాన 500 మంది, కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ గోవాడ మల్లికార్జునరావు నాయకత్వాన 150 మంది, కల్చరల్ హోం ప్రెసిడెంటు నాయకత్వాన 100 మంది, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎన్. దిశరథరామయ్య నాయకత్వాన సమితి, తదితర ఉద్యోగులు 150 మంది. జిల్లా పరిషత్ హైస్కూలు హెడ్ మాష్టరు శ్రీ ఎం. వి. కృష్ణారావు నాయకత్వాన 50 మంది ఉపాధ్యాయులు, మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి వై. సూర్యావతమ్మ నాయకత్వాన 300 మంది మహిళలు, విద్యార్థులు, విద్యార్థినులు శ్రీ బి. నరసింహారావు, కుమారి ఎన్. దుర్గ, ఎం. సుగుణల నాయకత్వాన 450 మంది పాల్గొన్నారు.

వీరందరు ఉదయం ఆరు గంటలకు గ్రామంలో జై ఆంధ్ర నినాదాలతో ఊరేగింపుజరిపి, మొవ్వ మెయిన్ రోడ్డులో వాల్లు పర్లాంగుల పొడవున కూర్చొన్నారు. చినముత్తేవిలో శ్రీ బోగాది సాంబశివరావు నాయకత్వాన 9 మంది పాల్గొన్నారు. కార్యాచరణసమితి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి రామకృష్ణారావు ఆధ్వర్యాన సామూహిక నిరాహారదీక్షలు జరుపబడినవి. స్థానిక కూచిపూడి యస్. వి. శ్రీ వి. మనోహరం నిర్వహించిన వచ్చి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూశారు.

గుంటూరు జిల్లా కాకాని బ్రిగేడ్ ఆఫీసు ప్రారంభం

గుంటూరు, ఫిబ్రవరి 11— గుంటూరు జిల్లా కాకాని బ్రిగేడ్ కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భాన శ్రీ కనక్కాయల అంకమ్మనాయుడు జెండా ప్రతిష్ఠాపన, శ్రీ గొలను కొండలరావు కార్యాలయం ప్రారంభోత్సవం, గిద్దె కృష్ణకుమారి కాకాని చిత్రపటం ఆవిష్కరణ చేశారు. ప్రత్యేక అతిథులుగా శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి, శ్రీ గణపా రామస్వామిరెడ్డి (గుంటూరు జిల్లా మార్కెటింగ్ సొసైటీ) పలకు విచ్చేశారు.

శ్రీ మాదాసు నాగయ్య అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలుగుతుందని ఈ విషయం మధ్యంతర ఎన్నికలలో చెప్పామని, అది ఇప్పుడు రుజువైందని, ఉద్యమాన్ని తీవ్రతరంచేయాలని, కాకాని బ్రిగేడ్ సభ్యులకు విజ్ఞప్తిచేశారు.

శ్రీ గణపా రామస్వామిరెడ్డి మాట్లాడుతూ, కాకాని బ్రిగేడ్ అమరవీరుని పేర నెలకొల్పబడినదని, ఆయన ఆశయ సిద్ధికోసం పోరాడాలని, క్రమశిక్షణతో మెలగాలని ఉద్బోధించారు.

కాకాని బ్రిగేడ్ సంయుక్త కార్యదర్శి శ్రీ మైకేల్‌రాజు, బ్రిగేడ్ ఆశయాన్నిగురించి, కార్యక్రమాన్ని గురించి వివరంగా చెప్పారు.

శ్రీ రాధాకుమార్, ప్రారంభోపన్యాసమివ్వగా, శ్రీ అంకమ్మ నాయుడు, శ్రీ వి. ఎల్. సుందరరావు, డాక్టర్ వై. వి. రావు, శ్రీమతి గిద్దె కృష్ణకుమారి ప్రసంగించగా, జిల్లా బ్రిగేడ్ కన్వీనర్ శ్రీ కిశోర్‌బాబు వందన సమర్పణతో సభ ముగిసింది.

గుంటూరు "కాకాని బ్రిగేడ్" వారిచే సామూహిక నిరశన దీక్షలు

గుంటూరు "కాకాని బ్రిగేడ్" వారి ఆధ్వర్యాన నాజ్ సెంటర్‌లో 50 మంది సభ్యులు సామూహిక నిరాహారదీక్ష జరిపారు. శ్రీ కిషోర్‌బాబు, పి. రామచంద్రరాజు, అంకినీడు దీక్షలను ప్రారంభించారు. బ్రిగేడ్ సభ్యులు జై ఆంధ్ర నినాదాలతో "ప్రత్యేక రాష్ట్రం కావాలి" వీరకాకాని జోహార్ అంటూ నిరాహారదీక్షను కొనసాగించారు.

గుంటూరు జిల్లాలో ఆర్.టి.సి. బస్సులు నిలిపివేయాలి

గుంటూరు, ఒంగోలు జిల్లాల కాకాని బ్రిగేడ్ అధ్యక్షులు కొడాలి కిషోర్‌బాబు ఇలా ప్రకటిస్తున్నారు :

అన్ని జిల్లాలలోను ఆర్. టి.సి. బస్సులు నడపడం లేదు. గుంటూరు జిల్లాలో సి. ఆర్. పి. సహాయంతో బస్సులు నడుపుతున్నారు. కాన ప్రజలు వీటిని బహిష్కరించవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను.

విజయవాడలో ప్రభుత్వ కళాశాలపద్ద నిరశనదీక్షలు

విజయవాడ, ఫిబ్రవరి 11— ప్రభుత్వ కళాశాల కార్యాచరణ సమితి అధ్యక్షులైన శ్రీ వి. సుధాకర్, కార్యదర్శి శ్రీ ఎన్. కృష్ణప్రసాద్ సంయుక్తంగా విడుదలచేసిన ప్రకటనలో, నిన్న కళాశాల ఎదుట జరిగిన సామూహిక నిరాహారదీక్షలో మొత్తం 100 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు, పూర్వపు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని తెలియచేశారు.

నిన్న విజయవాడలో ప్రదర్శనలపై మిలిటరీవారు జరిపిన దౌర్జన్యాన్ని తీవ్రంగా నిరసిస్తూ, ఇట్టి చర్యలను ప్రభుత్వం నిలుపు చేయని పక్షంలో కలంబోవు తీవ్ర పరిణామాలకు తాము బాధ్యులం కామని హెచ్చరించారు.

రైట్ కమ్యూనిస్టుల అండతో సమైక్యతా సభల ఏర్పాటు

ప్రభుత్వం కొత్త ధోరణి: శ్రీ సుంకర ప్రకటన

ఏలూరు, ఫిబ్రవరి 11— ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ సుంకరనత్య నారాయణ ఇలా ప్రకటిస్తున్నారు:

"గతవారం రోజులుగా ఆంధ్రదేశంలో పోలీసులు ఉద్యమాన్ని అణచడానికి ప్రతి ప్రాంతంలోను పుర్వకార్యకర్తలను అంతరంగిక భద్రతా చట్టం కింద అరెస్టులు చేయడం ప్రారంభించారు. పటుదోట్ల ఆంధ్రపెన నాయకులను అరెస్టు చేసిన ప్రభుత్వ కవ్వింపు చర్యను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.

ఈ రకమైన అక్రమ నిబంధనలవల్ల ఉద్యమం మరింత తీవ్రంకాగలదని, శాంతియుతంగా ఉద్యమాన్ని కొనసాగిస్తున్న ప్రజా నాయకులను నిర్బంధించడం ద్వారా ఉద్యమాన్ని అణచడానికి ఒక వైపున ప్రయత్నిస్తూ, మరొకవైపున కేంద్ర నాయకత్వం ఢిల్లీకి సంప్రతింపులు రావలసినదిగా ఉద్యమనాయకులనుకోరడం ఆశ్చర్యకరం.

ఈ రకంగా ఉద్యమాన్ని చీల్చడానికి చేసే ప్రయత్నాలను ఆంధ్ర ప్రజలు సహించరు. ఆంధ్రదేశంలో ప్రభుత్వం పూర్తిగా స్తంభీభూతం చేయబడి అర్థికంగా దివాళా కోరుతనానికి రాబడిన ఈ పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి ఇప్పటికైన నిర్బంధం-న నాయకులందరిని విడుదలచేసి, పి.ఆర్.పి. మిలిటరీ దళాలను ఉపసంహరించి, ప్రశాంత పరిస్థితులనుకల్పించి రాష్ట్ర విభజనకు అంగీకరిస్తూ వెంటనే ప్రకటించడంద్వారా విజ్ఞతను ప్రకటించవలసిందిగా కోరుతున్నాను.

ఉద్యమనాయకులను అందులో ముఖ్యంగా ప్రతిపక్షంవారిని నిర్బంధించి సమైక్యతా పరిరక్షణ పేరుతో రైట్ కమ్యూనిస్టుపార్టీ అండతో సభలు ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తున్నది.

"కాన ప్రధానమంత్రి ప్రతిష్ఠకోసం ప్రయత్నించక వెంటనే రాష్ట్ర విభజనకు అంగీకరిస్తూ ప్రకటించి, మరింత కష్టనష్టాలకు ఆంధ్రజాతిని గురిచేయకుండా ప్రజలకు ప్రశాంత జీవనాన్ని కలుగచేయగలదని నేను ఆశిస్తున్నాను."

పొగాకు ప్రొక్యూర్‌మెంటుకు ప్రత్యేక సంస్థ

ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి

బరోడా, ఫిబ్రవరి 15— పైవేటు ఏజెన్సీల గుత్తపెట్టుబడివాన్ని తిప్పుంచేందుకు ఒక ప్రత్యేక సంస్థద్వారా పొగాకును ప్రొక్యూర్‌చేసే తమ ఎతికాన్ని మంజూరు చేయవలసిందని బరోడా జిల్లా పొగాకు మార్కెటింగ్ కమిటీ సభ్యులు, మైసూరు రాష్ట్రంలోని బెల్గాంజిల్లాకు చెందిన పొగాకు ఎండించే రైతులు నిన్న ఒక సంయుక్త సమావేశం జరిపి, తమ తమ ప్రభుత్వాలకు విజ్ఞప్తిచేశారు

ఆంధ్ర పరిస్థితిపై డి. ఎం. కె. అంచనా

—ఎం.పి. శ్రీ విశ్వనాథన్ ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 11— ఆంధ్రప్రదేశ్ ఓటింగుకు మరొక ప్రత్యామ్నాయ మార్గమేదీ లేదని లోకసభలో డి. ఎం. కె. పక్షం ఉపనాయకుడు శ్రీ జి. విశ్వనాథన్ నిన్న ఇక్కడ పత్రికలవారితో అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలోని అయిదు జిల్లాలలో ఇటీవల తాను జరిపిన పర్యటనపై అభిప్రాయం వ్యక్తపరుస్తూ, ఆంధ్రోద్యమానికి అన్ని రకాల ప్రజల మద్దతువుందని శ్రీ విశ్వనాథన్ అన్నారు విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రభుత్వోద్యోగులు, లాయర్లు, డాక్టర్లు ఉద్యమంలో తీవ్రంగా పాల్గొంటున్నారని ఆయన చెప్పారు.

ఆంధ్ర, తెలంగాణాలు స్నేహపూర్వకంగా విడిపోవాలని కోరుకుంటున్నాయని, ఈ విషయంలో కేంద్రం జోక్యం చేసుకోరాదని అన్నారు.

ఉభయ ప్రాంతాలలోని డి.ఎం.కె. శాఖలు, రాష్ట్ర విభజనను సమర్థిస్తూ, తమ పార్టీ ప్రధాన కార్యాలయం అధికారపూర్వకంగా విధానాన్ని ప్రకటించాలని కోరినట్టు శ్రీ విశ్వనాథన్ తెలిపారు.

ఈ నెలలో జరిగే పార్లమెంటు సమావేశాలకు ముందే డి. ఎం. కె. పార్లమెంటరీ పార్టీ ఢిల్లీలో సమావేశమై నిర్ణయాన్ని తీసుకుంటుంది.

ఆంధ్రలో మొత్తం ప్రభుత్వమే స్తంభించిపోయిందని శ్రీ విశ్వనాథన్ అన్నారు. బ్యాంకులు, పోస్టాఫీసులుబారంలో మూడు రోజులు మాత్రమే పని చేయడానికి కార్యాచరణ సమితి అనుమతిస్తున్నదని ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలేవీ పని చేయడం లేదన్నారు. దేశవ్యాప్తంగా మొదటిసారిగా కోర్టులు, ప్రభుత్వ ఆసుపత్రులు మూసివేశారని ఆయన అన్నారు.

ప్రజలు పన్నులు చెల్లించడం లేదని, కేంద్రప్రభుత్వం కూడా అదాయపు పన్ను, ఎక్సైజ్ పన్నులను వసూలుచేయలేక పోతున్నాయని ఆయన అన్నారు.

శ్రీ విశ్వనాథన్ ఆంధ్ర పర్యటన

శ్రీ కరుణానిధి వివరణ

మద్రాస్, ఫిబ్రవరి 11— ఆంధ్ర జిల్లాలలో పర్యటించవలసిందిగా పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. విశ్వనాథన్‌ను తమ పార్టీ ఆదేశించలేదని తమిళనాడు ముఖ్యమంత్రి డి.ఎం.కె. అధ్యక్షుడు అయిన శ్రీ ఎం. కరుణానిధి మొన్న ఇక్కడ చెప్పారు.

అయితే, అక్కడి పరిస్థితిని పరిశీలించడానికి డి.ఎం.కె అధికారపక్షం అనుమతిని శ్రీ విశ్వనాథన్ తీసుకొన్నారని ఆయన అన్నారు.

ఆంధ్రజిల్లాలలో పర్యటించి తిరిగివచ్చిన తర్వాత శ్రీ విశ్వనాథన్ అభిప్రాయాలను తనకు తెలియజేసినట్టు శ్రీ కరుణానిధి వెల్లడించారు.

కర్నూలు రోటరీ క్లబ్ ఆధ్వర్యాన గోష్ఠి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఫిబ్రవరి 11— కర్నూలు రోటరీ క్లబ్ సమావేశం శ్రీ బి. జి. ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మరణించిన ప్రముఖులను తిరిగి ఈ లోకంలోనికి తీసుకరాలిగితే వీరు ఎవరిని ఎన్నుకుంటారు? ఎందుకు?" అన్న అంశంపై గోష్ఠి జరగింది.

తుంగభద్ర ఇండస్ట్రీస్‌కు చెందిన శ్రీ ఎస్. కద్రా ప్రసంగంలో ప్రస్తుతం వున్న పెక్కు లోపాలను తొలగించగల శక్తి కెనెడీకి వున్నదని ఆయనకు తిరిగి జన్మనిచ్చి ఉట్టుచేయాలని అన్నారు.

తమ రచనలద్వారా ప్రపంచానికి శాంతిని చేకూర్చగలరు కనుక షేక్స్పియర్ తిరిగి జన్మించాలని డాక్టర్ సిద్ధేష్ సూచించారు.

ఇంకా పలువురు ప్రసంగించారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ సీతారామ్ "మాజ రేటర్"గా వ్యవహరించారు. శ్రీ లక్ష్మీనారాయణ వందన సమర్పణ చేశారు.

'సాయుధ పోరాటానికి ప్రజలను నెట్టవద్దు'

కేంద్రానికి శ్రీ యలమంచిలి చంద్రశేఖర్ హెచ్చరిక

విజయవాడ, ఫిబ్రవరి 11— రాష్ట్ర ప్రజలు గత మూడు నెలలుగా ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా, శాంతియుత పద్ధతుల ద్వారా ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనకు ఆందోళన చేస్తున్నారని, కాని ప్రభుత్వం ప్రజల ఆందోళన గుర్తించినట్టు లేనిది అత్యుపయు వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ యలమంచిలి చంద్రశేఖర్ వేరొక ప్రకటనలో విమర్శించారు.

శ్రీ చంద్రశేఖర్ ఆ ప్రకటనలో ఇంకా ఈ విధంగా పేర్కొన్నారు: శాంతియుత పద్ధతుల ద్వారా ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింపచేశారు. ప్రదర్శనల ద్వారా బహిరంగసభల ద్వారా ప్రజలు తమ కోర్కెను వెల్లడించారు. కాని వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం గుర్తించినట్టు లేదు. ప్రజాస్వామ్య పద్ధతులలో జరిపే ఉద్యమాన్ని ప్రభుత్వం గుర్తించదనే భావం ప్రజలలో కలిగితే వారు తమ ఆశయ సాధనకు సాయుధ పోరాటం సాగించవచ్చు అందువలన ప్రజలకు ప్రజాస్వామ్య పద్ధతులలో విశ్వాసం పడలకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది.

కనుక, వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆంధ్రుల ప్రత్యేక రాష్ట్ర వాంఛను ఆమోదించి పరిస్థితులు విషమించకుండా చూడవలసిందని కేంద్రానికి శ్రీ చంద్రశేఖర్ హెచ్చరించారు.

డాక్టర్ సూర్యప్రకాశరావు సస్పెన్షన్ ఉత్తర్వు రద్దు

హైకోర్టు తీర్పు

బందరు, ఫిబ్రవరి 11— బందరు ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. సూర్యప్రకాశరావును సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును హైకోర్టు సస్పెండ్ చేసింది.

అయినను వెంటనే పనిలో చేరవలసిందిగా ప్రభుత్వం ఆదేశించినట్టు బందరు ఆర్. డి. ఓ. తెలియచేశారు.

శ్రీ పిన్నమనేనికి పామర్రు సర్పంచ్ అభినందనలు

పామర్రు, ఫిబ్రవరి 11— పామర్రు గ్రామ సర్పంచ్ శ్రీ నలజాల వెంకటేశ్వరరావు ఒక ప్రకటనచేస్తూ, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావును విడుదల చేయడం పరాలంలో తీసుకొనిన సమంజస చర్య అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనతృషితో శాంతియుత పద్ధతులలో ఉద్యమాన్ని నడుపుతున్న శ్రీ పిన్నమనేనికి అభినందనలు తెల్పుతూ, ఆంధ్ర ప్రజల ఆకాంక్ష సత్వరమే నెర